TGTEL/25/A4111

# మంచితనం

దినపత్రిక

జర్నలిస్ట్

MANCHITANAM JOURNALIST DAILY




manchithanamjournalist.online

బుధవారం, ఆగస్టు 05 2026, సంపుటి : 03 సంచిక : 19 - పేజీలు - 8 వెల : 5 రూ/..

### సెప్టెంబర్ 1 నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు

# టీ-ఫైబర్ ఇంటర్నెట్:



**హైదరాబాద్:** తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కా ర్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించా లని అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. రాష్ట్ర సచివా లయంలో టీ-ఫైబర్ సేవల విస్తరణపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా నిర్ణీత గడువులోగా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తూ బిల్లులు చెల్లించవద్దని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు ఏకీకృత డిజిట ల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు వినియోగిస్తున్న టీ-స్వాన్ (౦-హౌచీ) నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ-ఫైబర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపుదిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. నాణ్యమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచిం చారు. గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసి తెలం గాణను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ కనెక్టివి టీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఇందు కు అధికారులంతా సమన్వయంతో పనిచే యాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

### ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు రేవంత్ రెడ్డి

# విదేశీ పర్యటనలు


- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు విదేశీ పర్యటనలకు వెళ్లనున్న సీఎం
- మంగళవారం రాత్రి దిల్లీకి వెళ్లనున్న ముఖ్యమంత్రి



రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలకు వెళ్లనున్నారు. ఈనెల 17 నుంచి సెప్టెంబరు 10 మధ్య నాలుగు దేశాల్లో పర్యటించేందుకు ఏర్పాట్లు చేశారు. యూకే, అమెరికా, జర్మనీ, చైనా దేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి బృందం పర్యటించనుంది. పలువురు పారిశ్రామిక వేత్తలతో సమావేశాలు కానున్నారు. ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో విదేశీ యూనివర్సిటీలు, క్రీడలు, శిక్షణ సంస్థల భాగస్వామ్యంపై చర్చించనున్నారు. ఈనెల 16న ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించి 21ఏళ్లకే చట్టసభలకు పోటీ చేసే అవకాశం ఉండాలంటూ తీర్మానం చేసే అవకాశం ఉంది. రాత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ వెళ్లనున్నారు. రేపు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అనుమతులు, నిధులపై చర్చించనున్నారు. ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు : తెలంగాణలో ప్రపంచస్థాయి విద్యా ప్రమాణాలను తీసుకురావడం, యువతలో అం తర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పెంపొ ందించడం, క్రీడారంగాన్ని మరింత బలో పేతం చేయడం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన చేపట్టను న్నారు. ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు విదేశీ పర్యటన చేయను న్నారు. హైదరాబాద్ నుంచి ముందుగా యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)కు, అక్కడి నుంచి అమెరికాకు సీఎం వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం : ఈ పర్యటనలో ముఖ్యమంత్రి సలహాదారు కె.రామకృష్ణారావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు కూడా పాల్గొనే అవకాశం ఉంది. ఆయా దేశాల్లో ప్రభుత్వ, విద్యా, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులతో సమావేశాలు నిర్వహించి తెలంగాణ అభివృద్ధికి అవసరమైన సహకారంపై చర్చించనున్నారు.

### పేదరికం లేని సమాజం

# చూడాలనేది నా కల



**అమరావతి, ఆగస్టు 4:** రాష్ట్ర సమగ్ర సమాచారం ప్రజలకు తెలపడం ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్థికశాఖపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు 2024 నాటి పరిస్థితులు, తాజా పరిస్థితులపై వాస్తవాలు ప్రజల ముందు పెట్టారు. రెండు రాష్ట్రాలు అభివృద్ధి చేశా: ప్రజ లకు ఆర్థిక పరిస్థితిపై సమగ్ర సమాచారం చెబుతున్నట్లు సీఎం వివరించారు. ఇదొక చారి త్రక అంశమన్నారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన నాటి నుంచి ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశామన్నారు. ఎప్పటికప్పుడు ప్రోగ్రెస్ రిపోర్టులు ప్రజలకు తెలియజేయాలని అధికారు లుకు సూచించారు. ప్రభుత్వం బాగా పని చేస్తుందనేందుకు భోగాపురం విమానాశ్ర యం ప్రారంభోత్సవం నిదర్శనమన్నారు. ప్రభుత్వం పనిచేస్తే ప్రజలు ఎలా స్పందిస్తారో అన్నదానికి భోగాపురం ఉదాహరణ అని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తు అనుసంధానానికి అంతర్జా తీయ గేట్‌వేగా తయారు చేశామన్నారు. సమై క్యాంధ్రప్రదేశ్‌లో తెలుగు జాతి కోసం అభివృద్ధి చేశామని, రెండు రాష్ట్రాలు కూడా తానే అభివృద్ధి చేసినట్లు సీఎం పేర్కొన్నారు. 'సంపద పెరిగితే ఉపాధి పెరుగుతుంది. మార్పు తేవాలనే పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం.

### కాంగ్రెస్ అబద్ధాలకు 'కాళేశ్వరం'

# నీళ్లే సమాధానం





**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాలకు క్షేత్రస్థాయి లోని నీళ్లే సరైన సమాధానం చెబుతున్నాయని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.టి. రామారావు (కేటీఆర్) పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తన ప్రాముఖ్యతను మరొకసారి చాటిచెబుతోందని ఆయన సోమవారం సోషల్ మీడియా ప్లాట్ ఫార్మ్ 'ఎ' (ట్విట్టర్) వేదికగా వ్యాఖ్యానించారు. "రెండు లక్షల ఎకరాలకు భరోసా!"కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా శ్రీరాంసా గర్ () వరద కాలువను 'రివర్స్ పంపింగ్' పద్ధతిలో పునరుజ్జీవింపజేస్తున్న దృశ్యాలను కేటీఆర్ పంచుకున్నారు. వరద కాలువ పరిధిలోని రాంపూర్, రాజేశ్వరరావుపేట పంప్‌హౌస్‌ల నుండి నీటిని నిరంతరాయంగా ఎత్తిపోస్తున్నట్లు తెలిపారు. ఈ ఎత్తిపోతల ద్వారా సుమారు 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు పుష్కలంగా సాగునీరు అందుతోందని, ఇది తెలంగాణ రైతన్నల పంటలకు కొండంత భరోసానిస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. "రైతులకు నిజా నిజాలు తెలుసు' 'కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్ని అబద్ధాలు, దుష్ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని కేటీఆర్ అన్నారు. పచ్చని తమ పొలాల్లో నేరుగా ప్రవహిస్తున్న కాళేశ్వరం జలాలను కళ్లారా చూస్తున్న తెలంగాణ రైతాంగానికి ఏది నిజమో, ఏది అబద్ధమో స్పష్టంగా తెలుసని ఆయన స్పష్టం చేశారు.

# డిఫాల్ట్ మిల్లర్లపై కఠిన చర్యలకు సన్నాహాలు

- సీఎంఆర్‌పై మంత్రి ఉత్తమ్ ఫోకస్

**హైదరాబాద్, ఆగస్టు 4:** తెలంగాణలో కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) వ్యవస్థపై పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. సీఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత, సాంకేతిక సంస్కరణల పై చర్చించారు. గత 10-12 ఏళ్లుగా సీఎంఆర్‌లో జరిగిన వ్యవహారాలపై లోతుగా పరిశీలన చేపట్టారు. ప్రభుత్వానికి సీఎంఆర్ బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం. బకాయిల వసూళ్లపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. ఇప్పటివరకు నిర్వహించిన విజిలెన్స్ దాడులు, నమోదైన కేసులు, వాటి దర్యాప్తు పురోగతిపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. జిల్లాల వారీగా రైస్ మిల్లర్ల పనితీరు, సీఎంఆర్ బకాయిల పరిస్థితి, డిఫాల్టర్ల వివరాలపై అధికారులు నివేదికలు సమర్పించారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణకు కొత్త వ్యూహాలను రూపొందించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి పౌర సరఫరాల శాఖ, విజిలెన్స్, లీగల్ విభాగాల ఉన్నతాధికారులకు సమావేశా నికి హాజరుకావాలని ఆదేశాలు జారీ అయ్యా యి. రైతుల ప్రయోజనాలను పరిరక్షించడం, ప్రభుత్వ నిధుల రక్షణే ఈ సమావేశం ప్రధాన



లక్ష్యమని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

### మెటాపై కేసు నమోదు చేసిన ఆ డీసీపీని..

# రేవంత్‌రెడ్డి బదిలీ చేశారు

**హైదరాబాద్, ఆగస్టు 4 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేయడం రాజ్యాంగ హక్కు అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యా నించారు. మెటాపై కేసు నమోదు చేసిన డీసీపీ ఆనంద్ బాబుని తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసిందని పేర్కొన్నారు. (మంగళవారం) కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాజ్యాం గం ప్రకారం పని చేసిన ఆ అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి శిక్షించా రని తెలిపారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి ఆ డీసీపీని ట్రాన్స్‌ఫర్ చేశారని ఆరోపించారు. చట్టప్రకారం నడిచే అధికారులపై సీఎం వేటు వేస్తున్నారని ధ్వజమెత్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఫోన్‌ట్యాపింగ్ చేసి అధికార దుర్వినియోగం చేసిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం అదే తరహాలో వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై సోషల్ మీడియా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ మద్దతుతో ఉన్న టీవీకే ప్రభుత్వంలో... సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రతిపక్ష నేతను అరెస్ట్ చేశారని తెలిపారు. మరి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ కేసులు నమోదు చేసిన అధికారులను శిక్షిస్తోందని అన్నారు. రేపు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కూడా ఇలానే వదిలేస్తారా.



### నీట్ ప్రవేశాలకు

# సర్వం సిద్ధం

- 13 నుంచి రాష్ట్ర స్థాయి సీట్లకు ?

**కౌన్సిలింగ్ ప్రక్రియ**

**న్యూ ఢిల్లీ :** వైద్య విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులకు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యా లయం కీలక అప్‌డేట్ ఇచ్చింది. నీట్ ప్రవే శాల కౌన్సెలింగ్‌కు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వర్సిటీ వైస్-ఛాన్స లర్ డాక్టర్ చంద్రశేఖర్ ప్రకటించారు. సాంకే తిక కారణాల వల్ల ఆలిండియా కోటా కౌన్సె లింగ్ ఒకరోజు ఆలస్యంగా ప్రారంభం కాను ందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బ ందులు కలగకుండా కట్టుదిట్ట మైన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించా రు. ఆలిండి యా కోటా సీట్ల భర్తీకి సంబంధిం చిన కౌన్సెలింగ్ ఇవాళ్టి నుంచే ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, కొన్ని సాంకేతిక కారణాల రీత్యా అది సాధ్యపడలేదు. దీంతో ఈ కౌన్సెలింగ్ ప్రక్రియను వీసీ డాక్టర్ చంద్రశేఖర్ వెల్లడించారు. ఇక రాష్ట్ర కోటా సీట్లకు సంబ ంధించిన కౌన్సెలింగ్‌ను ఈ నెల 13వ తేదీ ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు.

### నటి త్రిషపై వివాదాస్పద వ్యాఖ్యలు

# మద్రాస్ హైకోర్టు బెయిల్ మంజూరు



**మద్రాస్ :** సినీ నటి త్రిషపై అసభ్య వ్యాఖ్యల కేసులో తమిళ నాడు ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిం ది. పిటిషనర్‌ను రిమాండ్‌కు తరలించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని అడ్వకేట్ జనరల్ విజయ నారాయన్ పేర్కొనడంతో కోర్టు బెయిల్ మంజూరు చేసింది. విచారణ తర్వాత స్టేషన్ బెయిల్‌పై ఉదయనిధిని విడిచిపెడతామని కోర్టు కు తెలిపారు. ఈ వాదనలను పరిగణలోకి తీసు కున్న కోర్టు పోలీసుల విచారణకు సహకరించా లన్న షరతుతో ఉదయనిధికి బెయిల్ మంజూరు చేసింది. అంతకుముందు తంజావూరు పోలీసు లు ఉదయనిధిని ఆయన నివాసంలో అరెస్టు చేశారు. ఈ క్రమంలో డీఎంకే కార్యకర్తలు, పోలీసు లకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో పలువురు డీఎంకే కార్యకర్త లను పోలీసులు అరెస్టు చేశారు. అయితే, తనపై వస్తున్న ఆరోపణలను తమిళనాడు ప్రతిపక్షనేత ఉదయనిధి స్టాలిన్ తీవ్రంగా ఖండించారు. కావాలనే తనపై తప్పుడు ప్రచారాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. తాను అనని మాటలను అన్నట్లు చూపించడానికి 'కట్, కాపీ, పేస్ట్' ఎడిటింగ్ పద్ధతులను ఉపయోగించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని వ్యాఖ్యానించారు. ఇటువంటి బెదిరింపులకు తాను భయపడనని, ఈ కేసును న్యాయపరంగా ఎదుర్కొంటానని తెలిపారు. అలాగే, తన అరెస్టుపై పోలీసుల చర్యను ఒక "కామెడీ"గా అభివర్ణించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న అనంతరం ఉదయనిధి మీడియాతో మాట్లాడారు.

బుధవారం,
ఆగస్టు 05 2026

TGTEL/25/A4111
జర్నలిస్ట్ మంచితనం దినపత్రిక
MANCHITANAM JOURNALIST DAILY



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : చైర్‌పర్సన్ కంటం శిరీష కృష్ణారెడ్డి

**- అలియాబాద్ మున్సిపాలిటీలో ఘనంగా వనమహోత్సవం, మొక్కల పంపిణీ కార్యక్రమం**



**మంచితనం జర్నలిస్ట్, శామీర్ పేట్ :**
అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో వనమహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డితో కలసి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కంటం శిరీష కృష్ణారెడ్డి పాల్గొని మొక్కలు నాటి, ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలన్నారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. అనంతరం మొక్కల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ప్రజలకు ఉచితంగా మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు శ్రీనివాస్, విజయ్ కుమార్, గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నాణ్యమైన భోజనం అందించాలి : తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు సరిత గోగుల

**- లాల్ గడి అంగన్ వాడీ (హెచ్ బి ఎల్) కేంద్రంలో ఆకస్మిక తనిఖీ**



**మంచితనం జర్నలిస్ట్, శామీర్ పేట్ :**
అంగన్వాడీ కేంద్రాల్లో బాలలకు, గర్భవతులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు సరిత గోగుల అన్నారు. అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్ గడి మలకపేట అంగన్ వాడీ (హెచ్ బి ఎల్) కేంద్రంలో అలియాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ కంటం శిరీష కృష్ణా రెడ్డి తో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో బాలలకు, గర్భవతులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పోషకాహారం, ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించడం తో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించాలన్నారు ఈ కార్యక్రమంలో అలియాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్, వైస్ చైర్మన్ మాలతి మాధవ రెడ్డి, కౌన్సిలర్లు జశ్వంత్ రెడ్డి, మౌనిక బాబు, స్వప్న రాంప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్షపతి, సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, భాస్కర్ గౌడ్, గ్రామస్థులు, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**మంచితనం జర్నలిస్ట్ కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ తొలి శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు.మంగళవారం షాపూర్‌నగర్‌లోని ఆయన కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం తదితర మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన వినతిపత్రాలను మాజీ ఎమ్మెల్యేకు అందజేశారు. అలాగే పలువురు తమ కుటుంబ శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందించి కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వానించారు.ప్రజలు వివరించిన సమస్యలను కూన శ్రీశైలం గౌడ్ శ్రద్ధగా విని, అత్యవసర సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మిగిలిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం తన బాధ్యత అని, ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోడ ఈశ్వరయ్య కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి



**మంచితనం జర్నలిస్ట్ యాచారం, ఆగస్టు 4 (న్యూస్):**
యాచారం మండలం మల్కిజ్గూడ గ్రామానికి చెందిన బోడ ఈశ్వరయ్య మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి ఆయన నివాసానికి వెళ్లి ఈశ్వరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ క్లిష్ట సమయంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మల్కిజ్గూడ గ్రామ సర్పంచ్ దేరంగుల శంకర్, మాజీ సర్పంచ్ గుండెల్లి మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ పల్లెర్ల లింగారెడ్డి, 9వ వార్డు సభ్యుడు కొలం శ్రీకాంత్ రెడ్డి, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని మృతునికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలిపారు.

# సామాజిక న్యాయ సాధనే లక్ష్యం.. సంకల్ప సభకు మోగిన శంఖారావం

**- మద్దాలి సాయికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా పోస్టర్ ఆవిష్కరణ**
**- ఆగస్టు 6న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో భారీ సభకు తెలంగాణ రక్షణ సేన పిలుపు**






**నేరేడ్మెట్, ఆగస్టు 4.మంచితనం న్యూస్ :-**
సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, వెనుకబడిన వర్గాల సాధికారతే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఈ నెల 6న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న "సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ" పోస్టర్‌ను మంగళవారం నేరేడ్మెట్‌లో ఘనంగా ఆవిష్కరించారు. తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకుడు మద్దాలి సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి వేముల భవానితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, సామాజిక వర్గాల ప్రతినిధులు పాల్గొని సభ విజయవంతానికి కట్టుబడి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దం దాటినా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం, సముచిత ప్రాతినిధ్యం పూర్తిస్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలు, సంక్షేమ పథకాల అమలులో సమానత్వం నెలకొల్పాలనే సంకల్పంతో ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆగస్టు 6వ తేదీ ఉదయం 10 గంటలకు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే ఈ సంకల్ప సభకు రాష్ట్ర నలుమూలల నుంచి యువత, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంఘాల ప్రతినిధులు, సామాజిక సంస్థల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభ ద్వారా సామాజిక న్యాయ పరిరక్షణ, వెనుకబడిన వర్గాల హక్కుల సాధన, సమాన ప్రాతినిధ్యం, రాజ్యాంగ స్ఫూర్తి పరిరక్షణ వంటి అంశాలపై భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నట్లు వెల్లడించారు.ప్రతి గ్రామం, ప్రతి బస్తీ, ప్రతి కాలనీ స్థాయిలో సభ ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించాలని, ప్రజలకు సభ లక్ష్యాలను చేరవేసి అధిక సంఖ్యలో తరలివచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. తెలంగాణ భవిష్యత్తు సామాజిక న్యాయంతోనే బలోపేతం అవుతుందని, అందుకోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సంకల్ప సభకు తెలంగాణ రక్షణ సేన మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి వేముల భవాని, తెలంగాణ రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షురాలు కుసుమ రజిత ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సభలో సామాజిక న్యాయ సాధనకు సంబంధించిన పలు కీలక తీర్మానాలు చేయనున్నట్లు వెల్లడించారు.
పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన మల్కాజిగిరి సీనియర్ నాయకులు కే. నవీన్ కుమార్ యాదవ్, మద్దాలి సాయికుమార్, సందీప్, ఆళ్ల జ్యోత్స్న, పిట్ల విజయలక్ష్మి, పద్మజ, ఆంజనేయ శర్మ, జాషువా తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో నాయకులు మాట్లాడుతూ, "సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభను ప్రజల ఉద్యమంగా తీర్చిదిద్దుదాం.. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు.

# బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 406 మందికి ఉచిత కళ్లద్దాల పంపిణీ



**మంచితనం జర్నలిస్ట్ ఇబ్రహీంపట్నం, ఆగస్టు 4 (న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్లద్దాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కళ్లద్దాలను అందజేశారు.
ఈ సందర్భంగా బూడిద రామ్‌రెడ్డి మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాల్లో వైద్య పరీక్షలు నిర్వహించి, శస్త్రచికిత్స అవసరం లేని వారికి అవసరమైన కళ్లద్దాలను గుర్తించి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి పేదవాడికి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం చేయించుకోలేని వారికి బీఆర్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని చెప్పారు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 2,500 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని భారత్ గార్డెన్, ఉప్పరిగూడ గ్రామం, యాచారం మండల కేంద్రం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కేంద్రాల్లో నిర్వహించిన కంటి వైద్య శిబిరాల ద్వారా 15 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు నిర్వహించగా, మొత్తం 406 మందికి ఉచిత కళ్లద్దాలను పంపిణీ చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉప్పరిగూడ సర్పంచ్ బోసుపల్లి శ్రీవేణి నందకుమార్, బూడిద నర్సింహారెడ్డి, మడుపు గోపాల్, పూన్నం రాము, మంగ ఐలేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ బీడీఎస్ ప్రవేశాలకు నోటిఫికేషన్
## విడుదల చేసిన కాళోజీ హెల్త్ యూనివర్సిటీ

**హైదరాబాద్**తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్, డెంటల్ కళాశాలల్లో 2026---27 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్ బీడీఎస్ కోర్సుల్లో కాంపిటెంట్ అథారిటీ కోటా (కన్వీనర్ కోటా) సీట్లలో ప్రవేశాల కోసం కాళోజీ నారాయ ణరావు హెల్త్ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది.2026 లో క్వాలిఫై అయిన విద్యార్థులు ఆగస్టు 5 ఉదయం 6 గంటల నుంచి ఆగస్టు 12 సాయంత్రం 6 గంటల వరకు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని యూనివర్సిటీ సూచించింది. సీట్ల మ్యాట్రి క్స్‌ను వెబ్ ఆప్షన్లకు ముందు ప్రత్యేకంగా ప్రకటిస్తామని పేర్కొంది.అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకునే ముందు ప్రాస్పెక్టస్‌ను పూర్తి గా




చదివి, అర్హతలు, రిజర్వేషన్లు, అవసరమైన ధ్రువపత్రాలు, నిబంధనలను పరిశీలించి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని విశ్వవిద్యాలయం సూచించింది. పూర్తి వివరాలు, సమాచారం కోసం వెబ్‌సైట్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కోరింది.

**విద్యార్థులకు ముఖ్యమైన సూచనలు**

ఆన్‌లైన్ దరఖాస్తుతో పాటు అన్ని సర్టిఫికెట్లను తప్పకుండా అప్‌లోడ్ చేయాలి.నమోదు ప్రక్రియ ఒక్కసారి మాత్రమే ఉంటుంది. ప్రతి రౌండ్ కౌన్సెలింగ్‌కు మళ్లీ సర్టి ఫికెట్లు అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదు.సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం తాత్కాలిక మెరిట్ జాబితా విడుదల చేస్తారు.

అనంతరం వెబ్ ఆప్షన్లు, కౌన్సెలింగ్ షెడ్యూల్, సీట్ల మ్యాట్రి క్స్‌ను వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారు.వెబ్ ఆప్షన్లు ఇచ్చేటప్పుడు కళాశాలల ప్రాధాన్యత క్రమాన్ని జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలని విశ్వవి ద్యాలయం సూచించింది.

## కాంగ్రెస్ సర్కార్ మళ్లీ వస్తే రైతులకు నరకమే
### రేవంత్ రెడ్డితోనే క్లోజ్ కాంగ్రెస్ కార్యకర్త



నేను కాంగ్రెస్ కార్యకర్తనే..కానీ ఈ ప్రభుత్వం గురించి చెప్పుకుంటే చెప్పుతో కొట్టుకున్నట్టే ఉన్నదని సొంత పార్టీ పాలనపై ఓ కాంగ్రెస్ కార్యకర్త ఆవేదన వ్యక్తం చేశాడు. సదరు కార్యకర్త మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు ఏమైనా మేలు జరిగిందా.. కేసీఆర్ రైతు రుణమాఫీ చేసిండు.. ఆయన చేసినవే ఈయన చేసిండు. కొత్తగా ఏం చేయలేదు.. క్రాప్ లోన్లు నేను ఇప్పించిన. అప్పుడు ఇప్పించినోళ్లకు కేసీఆర్ మాఫీ చేసిండు.. ఈయన మళ్లొచ్చి వాళ్లకే చేసిండు. కొత్తగా ఏదైనా పథకం అమలు చేసిండా రేవంత్ రెడ్డి. అని ప్రశ్నించాడు.ఒకవేళ ఈ ప్రభుత్వం మళ్లీ వస్తే రైతులకు నరకమే. ఇప్పటికిపుడు ఎలక్షన్ పెడితే ఒక్క డిపాజిట్ కూడా రాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలిపోతుందన్నాడు. బోనస్ ఇస్తా అన్నడు.. అది కూడా ఏం లేదు. అప్పుడు నేను కాంగ్రెస్‌కు ఓటెయ్యమని తిరిగినందుకు ఇప్పుడు ఊర్లో నన్ను అందరూ తిడతున్నారు. ఈ పార్టీ మళ్లీ 20 సంవత్సరాల దాకా లేవదు.. తొక్కి పడేసినట్టే. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డితోనే క్లోజ్. మళ్లీ జన్మలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదు. మళ్లీ కేసీఆర్ రాకపోతే ప్రభుత్వం చాలా దెబ్బతింటది.అడ్డి మారి గుడ్డి దెబ్బ లెక్క రేవంత్ అధికారంలోకి వచ్చిండు. కాంగ్రెసోళ్లంతా ఎప్పుడు పోతడో అని తలలు పట్టుకొని చూస్తున్నారు.

అందరూ అన్నట్టు ఆయన రాజ కీయ నాయకుడు కాదు.. గుంపు మేస్త్రీనే అని చెప్పుకొచ్చాడు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# ఉపాధ్యాయ సమస్యలను
## పరిష్కరించాలి యూఎస్‌పీసీ

**హైదరాబాద్** ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కా రానికి దశలవారీ పోరాటం నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిర్ణయించింది. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో యూఎస్‌పీసీ మంగళవారం మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ నాయకులు మాట్లా డుతూ.. ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని, వాటి పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యా శాఖ అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు క్రమంగా మూతపడుతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యా రంగానికి 15% నిధుల కేటాయింపు హామీని విస్మరించారని, నాణ్యమైన విద్య పేరుతో పాఠశాలల కుదింపునకు ప్రభుత్వం ప్రయ త్నిస్తుందని విమర్శించారు. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభిస్తున్నామని ఘనంగా ప్రకటించినప్పటికీ కేవలం యూకేజీ కే పరిమితం చేశారని, ప్రీ ప్రైమరీ తరగతులను మధ్యాహ్నం 12 గంటల వరకే నడపాలి. కానీ ప్రైవేటు పాఠశాలల్లో సాయంత్రం 4 వరకు ప్రీప్రైమరీ తరగతులు నడుస్తు న్నాయని, ప్రభుత్వ పాఠశాలలకు పంపితే మధ్యాహ్నం 12 తర్వాత తమ పిల్లలను ఎవరు చూసుకుంటారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారని వారు వాపోయారు. ప్రాథమిక విద్యకు అవరోధంగా




ఉన్న జీవో 25ను సవరించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పంది ంచడం లేదని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు టీచర్లు, 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక టీచర్‌ను నియ మించాలని డిమాండ్ చేశారు.నూతన జిల్లాలకు డీఈవో, రెవెన్యూ డివిజన్ కు ఒక డిప్యూటీ ఈవో, అన్ని మండలాలకు ఎంఈవో పోస్టులు మంజూరు చేయాలని, పీవో 2018 కి అనుగుణంగా సర్వీసు నిబంధనలు రూపొందించి పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 15 లోగా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని, టెట్ లో సర్వీసు వెయిటేజీ ఇవ్వాలని, స్పెషల్ టెట్ ను సబ్జెక్టు వారీ పేపర్లతో నిర్వహించాలని, సీపీఎస్ రద్దు చేయాలని, మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, విద్యా శాఖ లో బీసీ, గిరిజన గురుకులాల టైంటేబుల్ మార్చాలని, మోడల్, ఎయిడెడ్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేయాలని కోరారు.

కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని, జీవో 190 అమలు చేయాలని, 5 వాయిదాల కరువు భత్యం పీఆర్‌సీ వెంటనే ప్రకటి ంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను ప్రతినెలా రూ. 2000 కోట్ల చొప్పున విడుదల చేయాలని, హెల్త్ కార్డులు పూర్తి స్థాయిలో అమలుకు చొరవ తీసుకోవాలని సూచించారు. పై డిమాండ్ల పరిష్కారానికి దశలవారీ పోరాటాలు నిర్వహించాలని యూఎస్‌పీసీ నిర్ణయించింది. ఆగస్టు 7న నల్ల బ్యాడ్జీలతో పాఠశాలల్లో భోజన విరామ సమయంలో నిరసనలు, పీఆర్‌సీ ప్రకటించేదాకా ప్రతిరోజూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని యూఎస్‌పీసీ పిలుపు నిచ్చింది. ఆగస్టు 12, 13 తేదీల్లో మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, తహసీల్దార్లకు మెమోరాండం, 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వేలాది మంది ఉపాధ్యాయులతో చలో అసెంబ్లీ నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అన్ని సంఘాలు ఐక్య పోరాటాలకు కలిసి రావాలని, ఉపాధ్యాయులు అందరూ సంఘాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం ఈ పోరాటంలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

కార్యక్రమంలో చావ రవి, ఏ వెంకట్(టీఎస్ యూటీఎఫ్), సీహెచ్ అనీల్ కుమా ర్, ఎన్ తిరుపతి(టీపీటీఎఫ్), ఎం సోమయ్య, టీ లింగారెడ్డి(డీటీఎఫ్), కొమ్ము రమేష్ (బీటఎఫ్), మేడి చరణ్ దాస్ (ఎస్సీ, ఎస్టీ టీఎఫ్), ఎస్ హరికిషన్ (టీటీఏ), బీ కొండయ్య (ఎంఎస్‌టీఎఫ్), వై విజయ కుమార్, రవీందర్ (ఎస్సీ, ఎస్టీ యూఎస్) పాల్గొన్నారు.

## కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ
### కాళేశ్వరం ప్రాజెక్టు తన ప్రాముఖ్యతను నిరూపిస్తోంది కేటీఆర్

**హైదరాబాద్:**స్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా గోదావరి జలాలు ఎదురెక్కడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ... కాళేశ్వరం ప్రాజెక్టు తన ప్రాముఖ్యతను మరోసారి నిరూపిస్తోందని అన్నారు.రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ వరద కాలువను పునరుజ్జీవింపజేస్తూ.. వరద కాలు వలోని రాంపూర్, రాజేశ్వరరావుపేట పంప్ హౌస్‌ల నుంచి నీటిని ఎత్తిపోసి సుమారు 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అంది స్తూ తెలంగాణ రైతుకు కాళేశ్వరం ప్రాజెక్టు భరోసాను ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా, ఈ నీటిని తమ పొలాల్లో చూస్తున్న



తెలంగాణ రైతన్నలకు నిజాలేమిటో తెలుసని వ్యాఖ్యా నించారు.ఈ మేరకు ఆయన ట్విట్టర్ (ఎక్స్ ) వేదికగా కాంగ్రెస్ ఆరోపణలు తిప్పికొట్టారు. ఎస్సారెస్పీకి కాళేశ్వరం జలాలు ఎదురెక్కు తున్న వీడియోను షేర్ చేశారు.

## మరోమరో దళితుల భూమిపై కన్నేసిన
### రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డుకున్న బాధితులు


**రంగారెడ్డి జిల్లా:** రాష్ట్రలోభూముల ఆక్రమణలు కొనసాగుతున్నాయి. తాజాగా దళితుల భూములను కొల్ల గొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండల పరిధిలోని సర్వే నంబర్ 255/1లో ఉన్న 18 ఎకరాల భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన పేద రైతులకు పట్టాలు ఇచ్చంది. సదరు భూమిని స్వాధీనం చేసుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నింది. ప్రస్తుతం ఈ భూమిని స్వాధీనం చేసుకునేందుకు అధికారులు ప్రయత్నిసున్నారు. భూమిని స్వాధీనం చేసుకునేందుకు



వచ్చిన రెవెన్యూ అధికారులను అడ్డుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ భూమిని సాగు చేసుకుంటున్నామని, మా భూములు మాకే కావాలని నిన దించారు.

# విమానాలలో ప్రయాణికుల భద్రతపై
## దృష్టి పెట్టాలి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

విమానాలలో క్రమశిక్షణ, ప్రయాణికుల భద్రత, ప్రయాణికులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరిం చేలా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో ప్రశ్నించారు. ఇందుకు పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీ ధర్ మొహోల్ స్పందిస్తూ..విమానాలు, ప్రయాణీకులు, ఆస్తుల భద్రతను నిర్ధారించడం, విమానాల్లో క్రమశిక్షణ తదితర అంశాలకు సంబంధించి ప్రత్యేక విభాగాలతో పాటు స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని పేర్కొన్నారు.విమానాలలో క్రమశిక్షణ, ప్రయాణికుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వక ంగా




వ్యవహరించేలా అవాంఛనీయ లేదా అల్లరి ప్రవర్తనను నియంత్రించేందుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీ సీఏ) సివిల్ ఏవియేషన్ రిక్వైర్‌మెంట్స్, సెక్షన్ -3, ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్, సిరీస్-ఎం, పార్ట్-6 కింద 'హ్యాండ్లింగ్ ఆఫ్ అన్‌రూలీ,డిస్‌రప్టివ్ ప్యాసింజర్స్' పేరుతో ప్రత్యేక మార్గదర్శకాలు ఉన్నాయని ఎంపీ రవిచంద్రకు మంత్రి మొహోల్ తెలిపారు ప్రత్యేక అవసరాలున్న ప్రయాణికుల కోసం క్యాబిన్ సేఫ్టీ సర్క్యులర్-01/2016 ప్రకారం మార్గదర్శకాలు అమలులో ఉన్నాయని మంత్రి బదులిచ్చారు.

అలాగే, ప్రయాణీకుల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించేందుకు గాను తమ శాఖ 24 గంటల 'ప్యాసింజర్ అసిస్టెన్స్' కంట్రోల్ రూమ్‌ను అనుసంధానం చేసి విమానాల రాకపోకల సమయం, సామాన్ల భద్రత, వాటి చేరవేతలో తలెత్తిన సమస్యలు, రీఫండ్ అంశాలను డీజీసీఏ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా విమానయాన సంస్థలతో సమన్వయం మంత్రి వెల్ల డించారు.

## నేడు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు హైదరాబాద్‌కు ఎల్లో హెచ్చరికలు జారీ

రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. హైదరాబాద్‌లో తేలికపాటి వర్షంతో పాటు అక్కడక్కడ భారీ వర్షంకురిసే అవకాశం ఉందని తెలిపింది. అలాగే హైదరాబాద్ సహా 18 జిల్లాలకు ఎల్లో అలర్ట్‌జారీ అయింది.తెలంగాణ వ్యాప్తంగా ఆకాశం మబ్బు పట్టి ఉందని, వర్షాలతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే



అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. క్యములో నింబస్ మేఘాల ప్రభావంతో నిన్న హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణలో భారీ వర్షం కురిసింది.

# శిథిలావస్థలో గవర్నమెంట్ స్కూల్
## ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విద్యార్థుల చదువు

**మునిపల్లి:** విద్యార్థులకు సురక్షిత వాతావరణంలో విద్య అందించాల్సిన ప్రభుత్వ పాఠశాలే ఇప్పుడు భయానికి నిలయంగా మారింది. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని తరగతులకు హాజరవుతున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో గోడలు తడిసి, పైకప్పు బలహీనపడటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన నెలకొంది.

మునిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రస్తుతం సుమారు 143 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. సుమారు 60 ఏళ్ల క్రితం నిర్మించిన భవనం ఇప్పటికీ వినియోగంలో ఉండటంతో ఎప్పుడు కూలుతాయో తెలియదన్నట్లుగా ఉన్నాయి. అలాంటిది వర్షాకాలంలో ఈ పరిస్థితి మరింత దయనీయంగా మారింది. తరగతి గదుల గోడలు పూర్తిగా తడిసిపోవడంతో పాటు కొన్ని చోట్ల పగుళ్లు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.




**వర్షాలతో మరింత ప్రమాదకరం**

గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా తరగతి గదుల్లోకి నీరు చేరడంతో గోడలు పూర్తిగా తడిసిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లోనే విద్యార్థులకు పాఠాలు బోధించాల్సి వస్తోందని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులు కూడా భవనం పరిస్థితి చూసి భయాందోళన చెందుతున్నారు. ప్రమాదకరంగా మారిన పాఠశాల భవనానికి బదులుగా ప్రభుత్వం వెంటనే కొత్త భవనం నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. అప్పటి వరకు విద్యార్థులను సురక్షితమైన ప్రత్యామ్నాయ భవనానికి తరలించి తరగతులు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.కాగా, పాఠశాల పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) భీమ్‌సింగ్ తెలిపారు. పై అధికారుల ఆదేశాల మేరకు విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అవసరమైతే ప్రత్యామ్నాయ భవనంలో తరగతులు నిర్వహించే చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా స్పష్టం చేశారు.

బుధవారం,
ఆగస్టు 05 2026
TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక



# శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఆర్జిత సేవలు
## ప్రత్యేక దర్శనాలు రద్దు

**తిరుమల :** సెప్టెంబర్ 15 నుంచి 23 వ తేది వరకు తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో 9 రోజుల పాటు ఆర్జిత సేవ ను టీటీడీ రద్దు చేసింది. అష్టదళ పాదపద్మారాధన సేవ, తిరుప్పావడ సేవ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ సేవలను రద్దు చేసినట్లు సంబంధిత అధికారులు వివరించారు. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐ, దాతల దర్శనాలను కూడా రద్దు చేశామని వెల్లడించారు. కాగా తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. సోమవారం 78,561 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 33,361 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. టోకెన్లు లేని భక్తులకు



15 గంటల్లో సర్వదర్శనం కలిగిందని టీటీడీ అధికారులు వివరించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.31 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.

# ఏపీలో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్
## పిడుగులతో కూడిన వర్షాలు

**అమరావతి :** ఏపీలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిం ది. రానున్న మూడు గంటల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. విజయ నగరం, అల్లూరి సీతారామరాజు, విశాఖప ట్నం, అనకాపల్లి జిల్లాలకు అక్కడక్కడ వర్షా లు పడుతాయని తెలిపింది .గజపతినగరం, శృంగవరపుకోట, భీముని పట్నం పరిసర ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించింది. అన్నమ య్య, శ్రీసత్యసాయి, తిరుపతి, చిత్తూరు , అనం తపురం జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. ఈ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి చెదు రుముదురు వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశముందని వెల్లడించింది. వర్షాలు, పిడిగులు పడే సమయంలో సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని స్పష్టం చేసింది.



# గుంటూరు సమీపంలో రూ.100
## కోట్లతో కేంద్ర యోగా పరిశోధన సంస్థ

**అమరావతి:** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం నడింపాలెంలో రూ.100 కోట్ల వ్యయంతో కేంద్ర యోగా, ప్రకృతి వైద్య పరిశోధన సంస్థ ఏర్పాటు కానుంది. ఈ విషయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.మంత్రి తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు సమీపంలోని నడింపాలెంలో 15.03 ఎకరాల విస్తీర్ణంలో ఈ సంస్థను నిర్మించనున్నారు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ అధికారిక బృందం మంగళవారం ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించి ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. ఈ సంస్థలో 100 పడకల ఆధునిక ఆసుపత్రితో పాటు యోగా, ప్రకృతి వైద్యానికి సంబంధించిన పరిశోధన, శిక్షణ, వైద్య సేవలు ఒకేచోట అందుబాటులో ఉండనున్నాయి. ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించడంతో పాటు పరిశోధనలకు కూడా ఇది కేంద్రంగా మారనుంది. ప్రాజెక్టు అమలులో భాగంగా మూడు నెలల్లో స్థల అభివృద్ధి, రహదారి, కాలువలు తదితర మౌలిక సదుపాయాల పనులను పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వానికి అప్పగించనున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు వేగంగా చేపట్టనున్నట్లు వెల్లడించారు. రూ.100 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ కేంద్ర యోగా, ప్రకృతి వైద్య పరిశోధన సంస్థ కార్యకలాపాలు 2028 నాటికి ప్రారంభం కానున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.




# అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు జీతాలెందుకు
## స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని ఎమ్మెల్యేలపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజల కోసం పోరాటం చేయాల్సిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ఆయన ప్రశ్నించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రం, నియోజకవర్గాల కోసం పని చేయకపోతే మీరెందుకంటూ ఎమ్మెల్యేలపై ప్రశ్నల వర్షం గుప్పించారు. అసెంబ్లీకి రాకపోతే జీతభత్యాలు ఎందుకు ఇవ్వాలని సూటిగా ప్రశ్నించారు.ఇదే విషయాన్ని స్పీకర్ల కాన్ఫరెన్స్‌లోనూ తీర్మానించినట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. అసెంబ్లీకి రాని వారికి జీతభత్యాలు ఇవ్వకూడదంటే దానిపైనా చర్చ చేస్తున్నారని ఆగ్రహించారు. ఒకప్పుడు అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రసంగాలు చూసి.. మళ్లీ ఎప్పుడు సమావేశాలు నిర్వహిస్తారా అని ఎదురు చూసే వాళ్లమని అన్నారు. నేడు అసెంబ్లీలో అలా మాటాడే వారు ఎవరైనా ఉన్నారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు సమావే శాల్లో బూతులు తిట్టుకోవడమే సరిపోతుందని వ్యాఖ్యానించారు. నేటి రాజకీయాల్లో పూర్తిగా విలువలు పోయాయని స్పీకర్ అన్నారు




మరోవైపు, తెలుగు భాషను ప్రోత్సహిం చడం పైనా అయ్యన్నపాత్రుడు స్పందించారు. మన భాషను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని సూచించారు. తెలుగును శాసనసభలో ప్రోత్సహించడం కోసం సభాపతిగా తాను బాధ్యత తీసుకుంటానని పేర్కొన్నారు.

అసెంబ్లీ లో ప్రతి ఎమ్మెల్యే తెలుగులో మాట్లాడితేనే మైక్ ఇస్తానని, లేదంటే మైక్ కట్ చేస్తానని తేల్చి చెప్పారు. మండలి వెంకట కృష్ణారావు, వెంక య్య నాయుడు, ఎన్టీఆర్ వంటి వారిని నేటి తరం నేతలు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మె ల్యేలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచి ంచారు.

# మండలి వెంకట కృష్ణారావు సిద్ధాంతాల ఆదర్శంగా
## పని చేద్దాం వెంకయ్య నాయుడు

**విజయవాడ:** నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మండలి వెంకట కృష్ణారావు శతజయంతి కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలి వెంకట కృష్ణారావు కాంస్య విగ్రహాన్ని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం మండలి వెంకట కృష్ణారావు స్మృతికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి, తెలుగు భాషకు ఆయన చేసిన సేవలను మాజీ ఉపరాష్ట్రపతి ప్రశంసించారు.ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. ఏది ప్రారంభించాలన్నా రిబ్బన్ కత్తిరించడం సరికాదన్నారు. అది బ్రిటీష్ వారు నేర్పిన విధానమని చెప్పారు. మన దేశాన్ని, మనల్ని వారు విభజించి వెళ్లారని అన్నారు. ఏదైనా ముడి వేస్తే దానిని విప్పి ప్రారంభోత్సవ సూచికగా చూడాలన్నారు. మండలి వెంకట కృష్ణారావు వంటి మహనీయుల సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని అమలు చేయాలన్నారు. దివిసీమ ఉప్పెన సమయంలో ఆయన చేసిన సేవలు అద్భుతమని కొనియాడారు. గాంధేయవాదిగా ఆయన పనితీరును చూసే అదృష్టం తనకు దక్కిందన్నారు. ఏ శాఖ మంత్రిగా ఉన్నా ప్రతి పనిలో తనదైన ముద్ర వేశారని చెప్పారు. తెలుగు భాష పరిరక్షణకు మండలి




బుద్ధప్రసాద్ కృషి చేస్తూ తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్నారని అన్నారు. మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.వెంకట కృష్ణారావు జీవిత విశేషాలతో మల్లిఖార్జునరావు రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించామని వెంకయ్య నాయుడు చెప్పారు. మహనీయుల జీవితాల్లో జరిగిన ముఖ్య ఘట్టాలను ఇటువంటి పుస్తకాల ద్వారానే నేటి తరం తెలుసుకోవాలని అన్నారు. వెంకట కృష్ణారావు నిగర్వి, నిరాడంబరుడిగా ఉంటూనే సేవలందించారని కొనియాడారు. తెలుగు భాష పరిరక్షణ కోసం ఆయన ఎంతో పరితపిస్తూ కృషి చేసేవారని తెలిపారు. వెంకట కృష్ణారావు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని గురువులను గౌరవించే వారని గుర్తు చేశారు. ఆ రోజుల్లో ఆచార్య రంగాని అవనిగడ్డకు ఆహ్వానించి కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు. ఈ రాష్ట్రంలో రాజకీయ కార్యకర్తలకు పాఠశాలలు ఏర్పాటు చేసి ఆచార్య రంగా శిక్షణ ఇచ్చేవారని తెలిపారు. పాత రోజుల్లో కమ్యూనిస్టులు, జనసంఘ్ కూడా ఇలాగే శిక్షణ ఇచ్చేవారని అన్నారు. నేటి రోజుల్లో రాజకీయ నేతలకు తప్పనిసరిగా శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.నేడు అసెంబ్లీలో జరుగుతున్న రచ్చ, బూతులు చూస్తే ఆవేదన కలుగుతుందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. శాసనసభలో కొంతమంది మాట్లాడుతున్న తీరును మనం గమనిస్తున్నామని చెప్పారు. అందుకే ప్రజాప్రతినిధులకు కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మన మాతృభాషపై ప్రతి ఒక్కరూ మమకారం కలిగి ఉండాలని, పరభాషపై గౌరవం ఉండాలని అన్నారు. గుడిలో, బడిలో, అమ్మ ఒడిలో నుంచి వచ్చిన భాష తెలుగు అని పేర్కొన్నారు. విదేశాల్లోనూ చాలా మంది తెలుగు భాష పరిరక్షణ కోసం పాటుపడుతున్నారని తెలిపారు. మన కళలు, సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించాలంటే భాషను రక్షించుకోవడం చాలా ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ మన భాషను అలవాటు చేసుకోవాలని, మన పిల్లలకూ నేర్పించాలని సూచించారు. మాతృభాష మన కళ్లు అయితే, ఇంగ్లిష్ భాష కళ్లద్దాలు లాంటిదని అన్నారు. 'మమ్మీ, డాడీ' సంస్కృతి వదిలేసి 'అమ్మ, నాన్న' అని పిలిపించుకోవాలని మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వులన్నీ తెలుగులోనే ఇవ్వాలని, అది కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. అవసరమైన వారికి ఇంగ్లిష్‌లో అదనంగా కాపీలు ఇవ్వాలని సూచించారు. గతంలో ఇంగ్లిష్, ఉర్దూ వస్తేనే ఉద్యోగాలనే నిబంధన ఉండేదని.. ఇప్పుడు ఏపీ, తెలంగాణలో తెలుగు వస్తేనే ఉద్యోగాలనే నిబంధన అమలు చేయాలన్నారు. ఉద్యోగాలను మాతృభాషతో అనుసంధానం చేస్తేనే మన భాషను పరిరక్షించుకోవడానికి వీలు ఉంటుందని పేర్కొన్నారు. సినిమాల్లోనూ అసందర్భంగానో, ప్రాసల కోసమో ఇంగ్లిష్ పదాలను ఉపయోగిస్తున్నారని అన్నారు. ప్రసార మాధ్యమాలూ తెలుగు భాష పరిరక్షణ కోసం పనిచేయాలని సూచించారు. ప్రజలు, ప్రభుత్వం, పత్రికలు కలిసి పనిచేస్తేనే తెలుగు భాషకు పూర్వవైభవం వస్తుందని అన్నారు.

# ఏపీ లిక్కర్ స్కాం కిరణ్‌కుమార్‌రెడ్డికి
## ఈనెల 18 వరకు రిమాండ్




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసులో సిట్ దర్యాప్తు వేగవంతమైంది. ఈ కేసులో ఏ9 నిందితుడిగా ఉన్న కిరణ్‌కుమార్‌రెడ్డిని కోర్టు ఈ నెల 18వ తేదీ వరకు రిమాండ్‌కు పంపింది. అనంతరం ఆయనను గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. మద్యం ముడుపుల నగదును షెల్ కంపెనీల ద్వారా తరలించినట్లు కిరణ్‌కుమార్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆర్థిక లావాదేవీలకు సంబంధించి అధికారులు కీలక ఆధారాలను సేకరిస్తున్నట్లు సమాచారం.2024 నుంచి విదేశాల్లో ఉన్న కిరణ్‌కు మార్‌రెడ్డి నిన్న శ్రీలంక నుంచి వస్తుండగా అతడిని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అనంతరం సిట్ అధికారులు విచారించి కోర్టులో హాజరు పర చగా, న్యాయస్థానం ఈ నెల 18 వరకు రిమాండ్ విధించింది.

ఈ కేసులో ఆర్థిక లావాదేవీలు, షెల్ కంపెనీల పాత్రపై సిట్ అధికారులు మరింత లోతుగా దర్యాప్తు కొన సాగిస్తున్నారు. కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవ కాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# వైసీపీ నేతల సాగునీటి ప్రాజెక్టుల రక్షణ యాత్రపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఫైర్

**నంద్యాల జిల్లా:** వైసీపీ నేతలు చేపట్టిన రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల రక్షణ యాత్రను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ఆ పార్టీ నేతలు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహించారు. ఓ పక్క నీటి ప్రాజెక్టుల అభివృద్ధి కోసం చంద్రబాబు సర్కార్ వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే.. వైసీపీ నేతలు మాత్రం రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఫ్యాన్ పార్టీ నేతల తీరు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉందని మంత్రి జనార్ధన్ రెడ్డి విమర్శించారు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు గత రెండేళ్లలోనే రూ.12,480 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి జనార్ధన్ రెడ్డి వెల్లడించారు.



రాబోయే మూడేళ్లలో రాయలసీమ నీటి ప్రాజెక్టుల అభివృద్ధికి ఏకంగా రూ.35 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో సాగునీటి రంగానికి రూ.10,014 కోట్లు కేటాయించి పనులను వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. హంద్రీ-నీవా ఫేజ్-2 విస్తరణ పనుల కోసం మరో రూ.1,180 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీశైలం, గోరుకల్లు, అలగనూరు ప్రాజెక్టుల పునరుద్ధరణకు చంద్రబాబు ప్రభుత్వం రూ.610 కోట్లు కేటాయించిందన్నారు. 2014-19 మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే గోరుకల్లు రిజర్వాయర్ నిర్మాణం పూర్తయి ందని పేర్కొన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ లీకేజీల నివారణ కోసం కూటమి ప్రభుత్వం రూ.54 కోట్లు విడుదల చేసిందని, పనులు కూడా ప్రారంభమయ్యాయని మంత్రి తెలిపారు.

# రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు ప్రోత్సాహం మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అమరావతి:** విద్యుత్ రంగంపై ప్రభుత్వం ఇప్పటికే శ్వేతపత్రం విడుదల చేసిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పవర్ సెక్టార్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేశామన్నారు. వైసీపీ హయాంలో విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం చేశారని విమర్శించారు. అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు వల్ల నష్టాలు జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టామని తెలిపారు. గత ఏడాది కొంత మేర విద్యుత్ ఛార్జీలు తగ్గించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు కొనసాగుతోందని వెల్లడించారు.
సౌర విద్యుత్ ద్వారా లక్షలాది కనెక్షన్ల లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని మంత్రి



తెలిపారు. రైతులకు పెద్ద ఎత్తున వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నామని చెప్పారు. భారీగా రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ట్రాన్స్‌మిషన్ లైన్ల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజల నుంచి వినతులు వచ్చాయని.. రెవెన్యూ, భూ, విద్యుత్, పెన్షన్ సమస్యలపై వినతులను స్వీకరించామన్నారు.

# ఉదయనిధి స్టాలిన్ విడుదల మద్రాస్ హైకోర్టు
## ఆదేశాలతో రిలీజ్ చేసిన పోలీసులు

నటి త్రిషపై అభ్యంతరకర వ్యాఖ్యల కేసులో అరెస్టైన తమిళనాడు ప్రతిపక్ష నేత, డీఎంకే ఎమ్మెల్యే ఉదయనిధి స్టాలిన్ మంగళవారం సాయంత్రం విడుదలయ్యారు. మద్రాస్ హైకోర్టు ఆదేశాలతో సెంగిపట్టి పోలీసులు ఉదయనిధిని విడుదల చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఎదుట భారీగా అభిమానులు, కార్యకర్తలు గుమిగూడారు. త్రిషపై వ్యాఖ్యల నేపథ్యంలో మంగళవారం ఉదయం ఉదయనిధిని తన నివాసమైన నీలాంకారై నుంచి పోలీసులు అరెస్టు చేశారు. ఆయన తంజావూరులో వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో అక్కడికే తీసుకెళ్లారు. దీంతో ఉదయనిధి తరఫున ఆయన లాయర్లు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.వెంటనే ఆయనను విడుదల చేయాలని ఆదేశాలివ్వాల్సిందిగా కోర్టును కోరారు. దీనిపై ప్రభుత్వాన్ని కోర్టు ప్రశ్నించింది. తాము ఉదయనిధిని అరెస్టు చేసినప్పటికీ, పోలీస్ కస్టడీకి కోరడం లేదని తెలిపింది. కేవలం ప్రశ్నించడానికే ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపింది. దీంతో ప్రశ్నించడం పూర్తైన తర్వాత ఆయనను విడుదల చేయాలని ఆదేశిస్తూ మద్రాస్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీనికి అనుగుణంగా పోలీసులు ఉదయనిధిని దాదాపు గంటన్నర పాటు సెంగిపట్టి పోలీసులు ప్రశ్నించారు. విచారణ ఆయనను విడుదల చేశారు. ఉదయనిధి విచారణ జరుగుతున్నంతసేపు పోలీస్ స్టేషన్ వద్ద ఆయన పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో గుమిగూడారు. విచారణ అనంతరం బయటకు విడుదలైన ఉదయ నిధి.. వారికి అభివాదం చేస్తూ వెళ్లిపో యారు.సోమవారం తంజావూరులో డీఎంకే ఆధ్వర్యంలో ఒక ర్యాలీ, సభ జరిగింది. కావేరి జలాల విషయంలో చెలరేగిన వివాదంపై ఈ సభ జరిగింది. ఈ సందర్భంగా నటి త్రిషపై ఉదయనిధి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆయనపై పోలీస్ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో తమిళనాడులోని విజయ్ ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసింది. ఈ అరెస్టుపై తమిళనాడు మాజీ సీఎం, ఉదయనిధి స్టాలిన్ తండ్రి ఎంకే స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అహంకారం వినాశనానికి దారి తీస్తుందంటూ టీవీకేను, విజయ్ ను, బీజేపీని హెచ్చరించారు.



# రేపటి నుంచి ఇథనాల్ లేని పెట్రోల్
## అందుబాటులోకి నిజమేనా కేంద్రం క్లారిటీ

ఈ20 పెట్రోల్ వినియోగంపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా భారీ చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా ఒక ప్రచారం సోషల్ మీడియాలో ఊపందుకుంది. వినియోగదారుల డిమాండ్‌కు తలొగ్గిన కేంద్రం ఇథనాల్ లేని పెట్రోల్‌ను కూడా అందుబాటులోకి తెస్తున్నట్లు ఒక ప్రచారం మొదలైంది. అటు ఈ20 పెట్రోల్‌తోపాటు, ఇథనాల్ కలపని పెట్రోల్ కూడా మంగళవారం, ఆగస్టు 5 నుంచి అందుబాటులో ఉంటుందంటూ కొన్ని సోషల్ మీడియా అకౌంట్లలో, సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో ప్రచారం జరుగుతోంది.ఇదే సమయంలో ఈ20 పెట్రోల్ లీటర్‌కు రూ.105-రూ.110 వరకు ఉంటుందంటూ ధరపై కూడా ప్రచారం మొదలైంది. వీటన్నింటికీ సంబంధించి ఒక గ్రాఫిక్ ఇమేజ్ కూడా ఎస్ఎంలో షేర్ అవుతోంది. దీంతో ఈ అంశంపై ఏకంగా కేంద్రం స్పందించింది. కేంద్ర పెట్రోలియం, సహజవాయు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఫ్యాక్ట్ చెక్ అంటూ బదులిచ్చింది. ఆన్‌లైన్‌లో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని వెల్లడించింది. కేంద్రం అనుసరిస్తున్న చమురు పాలసీ, ధరల్లో ఎలాంటి



మార్పులు లేవని, దీనిపై జరుగుతున్న ప్రచారం నిజం కాదని స్పష్టం చేసింది. ఇందుకోసం అవసరమైతే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల (ఓఎంసీ) అధికారిక ఖాతాల్ని పరిశీలించాలని సూచించింది.ఇటువంటివి ప్రచారం చేసేముందు ఫ్యాక్ట్ చెక్ చేసుకోవా లని కోరింది. ఆన్‌లైన్‌లో కనిపించే దంతా నిజం కాదని స్పష్టం చేసింది. మరో వైపు.. ఈ20 చమురు విషయంలో ఎన్ని విమ ర్శలు వ్యక్తమవుతున్నా.. ఈ విషయంలో వెనక్కు తగ్గేది లేదని కేంద్రం మరోసారి స్పష్టం చేసింది. ఈ విషయాన్ని రాజ్యసభలో అధికారికంగా ప్రకటించింది.

# రూ 2000 దాటిన యూపీఐ పేమెంట్లపై
## చార్జీలు కొత్త చట్టంపై కసరత్తు చేస్తున్న కేంద్రం

దేశంలో ప్రస్తుతం యూపీఐ సేవల వినియోగం పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు యూపీఐ సేవలన్నీ ఉచితమే. కానీ, ఇకపై ఈ విధానంలో మార్పు వచ్చే అవకాశం ఉంది. యూపీఐ సేవలపై స్వల్ప ఫీజు వసూలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. దీనికోసం చట్టంలో మార్పులు తీసుకురానుంది. యూపీఐ పేమెంట్స్‌కు సంబంధించి అమ లులో ఉన్న పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్‌కు పార్లమెంట్‌లో సవరణలు చేయాలని కేంద్రం భావిస్తోంది.

ఈ సవరణ చట్టం అమలులోకి వస్తే యూపీఐ లావాదేవీలపై పరిమితమైన ఛార్జీలు విధిస్తారు. ప్రస్తుతానికి మాత్రం ఎలాంటి ఛార్జీలు విధించడం లేదు. కొత్త చట్టం ద్వారా పేమెంట్ ఇండస్ట్రీ వర్గాల ఎప్పటినుంచో కోరుతున్న మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) అమలు చేస్తారు. ఈ ప్రతిపాదిత చట్టం



ప్రకారం రూ.2,000 అంతకన్నా ఎక్కువ పేమెంట్స్‌పై 0.3 నుంచి 0.5 శాతం వరకు ఛార్జీ వసూలు చేస్తారు. అయితే, ఈ ఛార్జీని వినియోగదారుడు చెల్లించాల్సిన అవసరం లేదు. పేమెంట్ అందుకున్న వ్యాపారులు మాత్రమే ఈ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అంటే, కొత్త చట్టం ద్వారా యూపీఐ వినియోగదారులపై ఎలాంటి ఛార్జీలు, భారం పడదు. వ్యాపారులు మాత్రమే ఆ మొత్తం చెల్లించాలి. అది కూడా వార్షికాదాయం రూ.1.5 కోట్లు దాటిన వ్యాపారులే. చిన్న వ్యాపారులపై దీని ప్రభావం ఉండదు. భారీ వ్యాపారం చేసే వారిపైనే భారం పడుతుంది. ఈ చట్టం ప్రస్తుతం ప్రతిపాదన దశలోనే ఉంది. దీన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. ఒకవేళ దీన్ని అమలు చేయాలనుకున్నా.. ఎలా అమలుచేయాలి, దీని చట్టబద్ధత వంటి అంశాలపై పరిశీలన జరుగుతోంది. న్యాయపరమైన అంశాల్ని నిపుణులు పరిశీలిస్తున్నారు. ఆ తర్వాతే ఇది పార్లమెంట్‌లో సవరణకు వస్తుంది. అంత వరకు ప్రస్తుతం అమలవుతున్న విధానంలో ఏ మార్పూ లేదు. వినియోగదారులతోపాటు, వ్యాపారులు కూడా అదనంగా ఎలాంటి ఛార్జీలు చెల్లించనవసరం లేదు.

# సైనిక్ స్కూళ్ల ప్రైవేటీకరణపై రాహుల్ గాంధీ ఆగ్రహం
## ఆధారాలు చూపించాలన్న ప్రభుత్వం

**ఢిల్లీ:** దేశంలోని సైనిక స్కూళ్లను ప్రైవేటీకరించడంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. సైనిక్ స్కూళ్లను ఆర్ఎస్ఎస్‌కు అప్పగిస్తున్నారంటూ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి ఆన్ డిఫెన్స్ మెంబర్స్‌కు సంబంధించిన సమావేశం మంగళవారం ఢిల్లీ లో జరిగింది. ఈ సమావేశానికి ఈ కమిటీలో సభ్యులైన కాంగ్రెస్ ఎంపీలు రాహుల్ గాంధీ, కార్తీ చిదంబరం, పవన్ ఖేరా, టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా, బీజేపీ ఎంపీలు రాధా మోహన్ సింగ్, సుధాన్షు త్రివేదితోపాటు పలువురు సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సైనిక్ స్కూళ్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సైనిక్ స్కూళ్లను ప్రైవే టీకరించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో అనేక



సైనిక స్కూళ్లను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తున్నారని, ఇదే సమయంలో ఆర్ఎస్ఎస్‌తో సంబంధం కలిగిన వారి చేతుల్లో విద్యా సంస్థల్ని పెడుతు న్నారని రాహుల్ ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణల్ని బీజేపీ ఎంపీలు తీవ్రంగా ఖండించారు. దీనిపై ఆధారాలుంటే సమర్పించాలని రాహుల్‌కు సూచించారు. సరైన ఆధారాలు, డాక్యువెంట్లు లేకుండా ఆరోపణలు చేయడం తగదని సూచించారు.రాహుల్ చేసిన ఆరోపణలపై ఈ కమిటీ చైర్మన్, బీజేపీ ఎంపీ రాధా మోహన్ సింగ్ కూడా అభ్యంతరం వ్యక్తం చేశారు. సైనిక స్కూళ్ల ప్రైవేటీకరణ జరుగుతుందన్న అంశంపై ప్రభుత్వం నుంచి పూర్తి నివేదిక కావాలని ఆయన కోరారు.

ఈ అంశంలో ప్రభుత్వ పాత్ర ఎంతవరకు ఉందనేదానిపై విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

# అమెరికాపై ఆగ్రహం వ్యక్తం
## చేసిన మొజ్తాబా ఖమేనీ

**అమెరికా:** అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. ఈ క్రమంలో అమెరికాపై ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తంచేశారు. నిర్మాణంలో ఉన్న తమ అణు విద్యుత్ కేంద్రంపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించిందని ఆరోపించారు. అమెరికాను 'క్రిమినల్ దేశం అని, 'గ్రేట్ సాతాన్ అని విమర్శించారు. ఈ సందర్భంగా మొజ్తబా ఖమేనీ తన తండ్రి, ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరైన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఓ సందేశాన్ని విడదల చేశారు.ఇంతటి గొప్ప ప్రజాస్పందన ప్రాంతీయ రాజకీయంపరంగా కొత్త మార్పులకు తెరతీసిందని ఆయన అన్నారు. అమెరికా ఆధిపత్యానికి గండికొట్టేందుకు ఇదే నిదర్శనమని ఖమేనీ చెప్పుకొచ్చారు. కాగా జోర్డాన్‌లో ఇరాన్ మద్దతుగల బలగాల దాడిలో అమెరికాకు చెందిన సైనికులు ఇద్దరు మృతి చెందగా.. పలువురు గాయపడినట్లు అమెరికా ఇటీవల ధ్రువీకరించింది. దీనికి అమెరికా



ఐఆర్‌జీసీ స్థావరాలు సహా వైమానిక రక్షణ వ్యవస్థలు, క్షిపణులు, డ్రోన్ నిల్వల కేంద్రాలే లక్ష్యంగా ప్రతిదాడులు చేపట్టినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) తెలిపింది.తాజా దాడుల్లో నిర్మాణంలో ఉన్న ఓ అణు విద్యుత్ కేంద్రంపై అమెరికా దాడి చేసిందని ఇరాన్ ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలపై అమెరికా ఇప్పటివరకు అధికా రికంగా స్పందించలేదు.

# హసీనా ప్రెస్‌మీట్‌తో మా ప్రభుత్వానికి ఏ సంబంధం లేదు
## భారత విదేశాంగ శాఖ


**బంగ్లాదేశ్:** దేశ రాజధానిలో బుధవారం జరగనున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా వర్చువల్ మీడియా సమావేశం తో భారత ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని విదేశాంగ శాఖ స్పష్టంచేసింది. ఇది పూర్తిగా ఒక 'ప్రైవేట్ మీడియా సంస్థ' నిర్వహిస్తున్న కార్యక్రమమని, అక్కడ వ్యక్తమయ్యే ఏ అభిప్రాయాలనూ భారత్ సమర్థించదని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.ఫారిన్ కరస్పాండెంట్స్ క్లబ్ (ఖీజజ) ఆధ్వర్యంలో జరగనున్న ఈ సమావేశంపై బంగ్లాదేశ్ తన ఆందోళనలను భారత్‌కు తెలిపింది. గత ఏడాది నుంచి భారత్‌లో ఉంటున్న షేక్ హసీనా ప్రసంగం ద్వారా ఇటీవలి ద్వైపాక్షిక సంబంధాల మెరుగుదలపై ప్రతికూల ప్రభావం పడవచ్చని బంగ్లాదేశ్ భావిస్తోంది. సోమవారం బంగ్లాదేశ్ విదేశాంగ వ్యవ



హారాల సలహాదారు హుమాయూన్ కబీర్, బంగ్లాదేశ్‌లో భారత హైకమిషనర్ దినేష్ త్రివేదిల మధ్య జరిగిన భేటీలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది.ఇదే సందర్భంలో బంగ్లాదేశ్ ప్రధాని తారిఖ్ రెహమాన్‌కు ఫిబ్రవరి 2026 లో అధికారిక ద్వైపాక్షిక పర్యటన కోసం ఆహ్వానం అందించినట్లు జైస్వాల్ వెల్లడించారు. అంతేకాకుండా ప్రస్తుత బిమ్‌స్టెక్ చైర్మన్ హోదాలో సెప్టెంబర్ 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న 18వ బ్రిక్స్ (దీ=×జూ) శిఖరాగ్ర సదస్సు అవుట్‌రీచ్ సెషన్‌కు హాజరు కావాల్సిందిగా బంగ్లాదేశ్ ప్రధానికి ప్రత్యేక ఆహ్వానం పంపినట్లు తెలిపారు. 2027లో బిమ్‌స్టెక్ 30వ వార్షికోత్సవం సందర్భంగా ఢాకాలో బిమ్‌స్టెక్ సదస్సుకు బంగ్లాదేశ్ ఆతిథ్యం ఇవ్వనున్న తరుణంలో ఈ ఆహ్వానానికి ప్రాధాన్యం ఏర్పడింది.

# ఇంగ్లిష్ ఛానెల్‌లో బోటుకు అగ్నిప్రమాదం
## 157 మంది వలసదారుల్ని రక్షించిన రెస్క్యూ టీంలు


వివిధ దేశాలకు చెందిన వలసదారులు అక్రమంగా యూరప్ దేశాలకు వలసవెళ్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఫ్రాన్స్, బ్రిటన్‌లకు ఇంగ్లిష్ ఛానెల్ ద్వారా నిత్యం వేలాదిగా తరలివెళ్తుంటారు. వీరిలో కొందరు మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోతుంటారు. ఎందుకంటే ఇది అక్రమ మార్గం. తగిన జాగ్రత్తలు తీసుకోకుండానే, సరైన ప్రమాణాలు పాటించని బోట్లు, నాటు పడవల్లో వెళ్తుంటారు. దీంతో కొన్నిసార్లు అవి ప్రమాదాలకు గురై.. పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతుంటారు. తాజాగా ఇంగ్లిష్ ఛానెల్‌లో ఇలాంటి ఒక ఘటన జరిగింది. వలసదారులతో ఫ్రాన్స్ నుంచి బ్రిటన్ వెళ్తున్న ఒక బోటు, మంగళవారం వేకువఝామున అగ్నిప్రమాదానికి గురైంది. కెనడా, బ్రిటిష్ కొలంబియా, వెర్నాన్



పరిధిలోని నదిపై బోటులో వెళ్తుండగా అది ఉన్నట్లుండి అగ్నిప్రమాదానికి గురైంది. దీంతో బోటులోని సిబ్బంది రెస్క్యూ టీంలకు సమాచారం అందించారు. వారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, ఆలోపే బోటు చాలా వరకు అగ్నిప్రమాదానికి గురైంది. అయినప్పటికీ రెస్క్యూ టీంలు శ్రమించి, దాదాపు 157 మంది వలసదారుల్ని రక్షించారు. ఈ ఘటనలో ఇతర బాధితులకు సంబంధించిన వివరాలేమీ తెలియలేదు. బ్రిటన్‌తోపాటు ఫ్రాన్స్‌కు చెందిన సిబ్బంది కూడా కొందరిని రక్షించారు. బౌలోగ్నే-సుర్-మెర్ సరిహద్దు వద్ద నౌకల్ని రక్షించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుంటారు.

# విస్తరిస్తున్న వాషింగ్టన్ వైల్డ్‌ఫైర్ వేలాది మంది
## సురక్షిత ప్రాంతాలకు తరలింపు

**అమెరికా:** అమెరికాలో అగ్నికీలలు విధ్వంసం సృష్టిస్తున్నాయి. వాషింగ్టన్ రాష్ట్ర పరిధిలోని అటవీ ప్రాంతాన్ని కార్చిచ్చు దహించి వేస్తుండగా సమీపంలోని వేల మంది ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తాజాగా మరో 60 వేలమందిని తాత్కాలిక శిబిరాలకు పంపారు. మంటలకు కారణమని భావిస్తున్న స్పోకేన్ చెందిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.ప్రస్తుతం వాషింగ్టన్ వ్యాప్తంగా 16 ప్రదేశాల్లో కార్చిచ్చు విస్తరించింది. వందల భవనాలు అగ్నికి ఆహుతయ్యాయి. స్పోకేన్ ప్రాంతంలో మంటలు కొనసాగుతుండటంతో వాటిని అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. బలమైన గాలులు, పొడి వాతావరణం కారణంగా మంటలను



నియంత్రించడం సవాలుగా మారింది. నష్టం తీవ్రతను అంచనా వేస్తున్నట్లు స్పోకేన్ మేయర్ లీసా బ్రౌన్ వెల్లడించారు.తాజా పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడిన తర్వాత.. వాషింగ్టన్ రాష్ట్ర గవర్నర్ బాబ్ ఫెర్గూసన్ రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. కార్చిచ్చు వేగంగా వ్యాపిస్తుండటంతో ప్రభావిత ప్రాంతాల్లో ఇళ్లను ఖాళీ చేయిస్తున్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మరోవైపు ఈ వారం ఉష్ణోగ్రతలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.మంటలు చెలరేగుతున్న ప్రాంతాల్లో డ్రోన్‌లు ఎగరవేయడంపై నిషేధం విధిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. అలాంటి చర్యలను చట్టవిరుద్ధంగా పరిగణిస్తామన్నారు. సహాయక చర్యలు కొనసాగిస్తున్న అగ్నిమాపక విమానాలు, హెలికాప్టర్లకు అవి ఆటంకం కలిగి స్తున్నాయని, డ్రోన్‌ల వల్ల ఆదివారం 26 సార్లు అగ్నిమాపక కార్యకలాపాలకు అంతరాయం కలిగిందని తెలిపారు.

# బాదంపప్పు వాల్‌నట్స్ వంటి గింజలను ఎక్కువ కాలం పాటు ఇలా నిల్వ చేయండి

గింజలు (నట్స్) ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఆహారాల్లో ఒకటి. బాదం, పిస్తా, అక్రోట్స్ వంటి నట్స్‌లో విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు సమృద్ధిగా ఉంటాయి. అయితే వీటి పూర్తి ప్రయోజనా లను పొందాలంటే సరైన పరిమాణంలో తీసుకోవడంతో పాటు వాటిని సరిగ్గా నిల్వ చేయడం కూడా చాలా ముఖ్యం. తేమ, వేడి, గాలి ప్రభావానికి గురైతే నట్స్ త్వరగా పాడైపోయే అవకాశం ఉంటుంది. తయారీ తేదీ, నిల్వ చేసే ఉష్ణోగ్రత వంటి అంశాలు కూడా వాటి నిల్వ కాలాన్ని ప్రభావితం చేస్తాయి. కొన్ని సులభమైన జాగ్రత్తలు పాటిస్తే నట్స్‌ను ఎక్కువకాలం తాజాగా ఉంచుకోవచ్చు. ముందుగా నట్స్‌ను తాజాగా కొనుగోలు చేయడం మంచిది. ఒకేసారి ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయడం కంటే కొన్ని వారాల్లో వినియోగించగలిగేంత పరిమాణంలో కొనడం ఉత్తమం. ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసిన నట్స్‌ను సరిగా నిల్వ చేయకపోతే వేడి కారణంగా త్వరగా పాడయ్యే అవకాశం ఉంటుంది. కొనుగోలు చేసే ముందు వీలైతే వాటి తాజాదనాన్ని రుచి చూసి నిర్ధారించుకోవడం మంచిది.



**తేమ వెళ్లకుండా..**

నట్స్‌ను గాలి చొరబడని డబ్బాల్లో నిల్వ చేయడం ఉత్తమ మార్గం. గాలి లోపలికి వెళ్లకుండా ఉండటం వల్ల అవి ఎక్కువకాలం తాజాగా ఉంటాయి. ముఖ్యంగా బాదం, అక్రోట్స్ వంటి నట్స్ బయట వాసనలను సులభంగా పీల్చుకునే స్వభావం కలిగి ఉంటాయి. గాలి చొరబడని కంటైనర్లు ఈ సమస్యను నివారించడంలో సహాయపడతాయి. నట్స్‌ను ఎప్పుడూ చల్లని, పొడి ప్రదేశంలో ఉంచాలి. స్టవ్ పైన ఉన్న కిచెన్ క్యాబినెట్‌లలో లేదా అధిక వేడి ఉండే ప్రదేశాల్లో నిల్వ చేయడం మంచిది కాదు. అధిక ఉష్ణోగ్రతలకు గురైతే నట్స్ త్వరగా పాడై రుచి మారిపోతుంది. అలాగే నిల్వ చేసే ముందు అవి పూర్తిగా పొడిగా ఉన్నాయో లేదో కూడా నిర్ధారించుకోవాలి.

**రుచి తగ్గినట్లు అనిపిస్తే..**

నట్స్ కొద్దిగా పాతబడి రుచి తగ్గినట్లు అనిపిస్తే, వాటిని ఓవెన్‌లో కొన్ని నిమిషాలు స్వల్పంగా వేడి చేయవచ్చు. ఇలా చేయడం వల్ల వాటి సహజ రుచి కొంతవరకు తిరిగి వచ్చే అవకాశం ఉంటుంది. అయితే నట్స్‌లోని సహజ నూనెలు పూర్తిగా చెడిపోయి ఉంటే ఈ పద్ధతి ఉపయోగపడదు. ఈ చిన్నచిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా నట్స్‌ను ఎక్కువ కాలం తాజాగా ఉంచుకో వడంతోపాటు వాటి రుచి, నాణ్యతను కూడా కాపాడుకోవచ్చు.

# పనీర్ ఫ్రైడ్ రైస్ ఎలా తయారు చేయాలంటే



**కావలసిన పదార్థాలు:** మొక్కజొన్న పిండి- రెండు స్పూన్లు, పనీర్ ముక్కలు - పది, అన్నం - అర కప్పు, అల్లం, వెల్లుల్లి పేస్టు - స్పూను, మిరియాల పొడి - అర స్పూను, కారం - అర స్పూను, సోయా సాస్ - స్పూను, ఉల్లి ముక్కలు - అర కప్పు, క్యారెట్ ముక్కలు - అర కప్పు, క్యాప్సికమ్ - అరకప్పు, ఉప్పు, నూనె - తగినంత.

**తయారుచేసే విధానం:** పనీర్‌ను ముక్కలుగా కోసి మొక్కజొన్న పిండిలో అద్ది, నూనెలో వేయించి పక్కన పెట్టుకోవాలి. ఓ బాణలిలో కాస్త నూనె వేసి అల్లం, వెల్లుల్లి పేస్టు వేయించాలి. ఓ నిమిషం తరవాత వేగిన పనీర్ ముక్కలు కలపాలి. రెండు నిమిషాల తరవాత అన్ని కూరగాయల ముక్కలూ జతచేయాలి. కారం, మిరియాల పొడి, సోయా సాస్ వేసి బాగా కలపాలి. తగినంత ఉప్పును చేర్చాలి. కూరగాయలు మగ్గాక అన్నాన్ని చేర్చి రెండు నిమిషాలు మూతపెట్టి ఉడికిస్తే పనీర్ ఫ్రైడ్ రైస్ సిద్ధం.

# వయస్సు పెరుగుతున్న కొద్దీ చర్మంపై కనిపించే ముడతలను ఇలా తగ్గించుకోండి

వయసు పెరుగుతున్న కొద్దీ చర్మంపై ముడతలు కనిపించడం సహజం. అయితే కేవలం వయసే కాదు, చర్మంలో తేమ తగ్గడం, స్థితిస్థాపకత (ఎలాస్టిసిటీ) కోల్పోవడం, అధిక సూర్యరశ్మి, కాలుష్యం, ధూమపానం, అలాగే పోషకాహార లోపాలు కూడా ముడతలు త్వరగా రావడానికి కారణమవుతాయి. చాలా మంది వీటిని తగ్గించేందుకు ఖరీదైన యాంటీ ఏజింగ్ క్రీములను ఉపయోగిస్తుంటారు. అయితే ఇంట్లోనే లభించే కొన్ని సహజ పదార్థాలతో కూడా చర్మ సంరక్షణ చేసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అదే సమయంలో సమతుల్యమైన ఆహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం కూడా ఎంతో ముఖ్యమని చెబుతున్నారు. మొట్టమొదటగా గుడ్డు తెల్లసొనను ఉపయోగించవచ్చు. ఒక గిన్నెలో గుడ్డు తెల్లసొనను బాగా గిలక్కొట్టి నేరుగా ముఖంపై రాసి, మృదువుగా మసాజ్ చేయాలి. సుమారు 15 నిమిషాలు లేదా పూర్తిగా ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఇందులో ఉండే ప్రోటీన్, విట మిన్ బి, విటమిన్ ఇ చర్మాన్ని పోషించి ముడతలను తగ్గించడంలో సహాయ పడతాయి.

**ఆలివ్ ఆయిల్, నిమ్మరసం..**

ఆలివ్ ఆయిల్ కూడా చర్మానికి మంచి సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. రాత్రి నిద్రపోయే ముందు కొన్ని చుక్కల ఆలివ్ ఆయిల్‌ను ముఖంపై మృదువుగా మసాజ్ చేసి, అదనంగా ఉన్న నూనెను మృదువైన వస్త్రంతో తుడవాలి. ఇలా చేయడం వల్ల ఉదయానికి చర్మం మరింత మృదువుగా, తేమతో కనిపించే అవకాశం ఉంటుంది. నిమ్మరసంలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. కొద్దిగా నిమ్మరసాన్ని ముడతలు ఉన్న ప్రాంతాల్లో రాసి సున్నితంగా మసాజ్ చేయవచ్చు. ఇది చర్మాన్ని కాంతివంతంగా కనిపించేలా చేయడంలో తోడ్పడుతుంది. అయితే నిమ్మరసం ఆమ్ల గుణాలు కలిగి ఉండటంతో ఎక్కువగా లేదా తరచూ ఉపయోగించకుండా జాగ్రత్త వహించాలి. అలోవెరా జెల్‌లో ఉండే మాలిక్ యాసిడ్ చర్మ స్థితిస్థాపకతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. తాజా అలోవెరా ఆకులోని జెల్‌ను తీసి ముఖంపై రాసి 15 నిమిషాల తర్వాత కడిగేయాలి. లేదా విటమిన్ ఇ ఆయిల్‌తో కలిపి కూడా ఉపయోగించవచ్చు.



**అరటి పండు, క్యారెట్లు..**

అరటిపండులోని పోషకాలు కూడా చర్మానికి మేలు చేస్తాయి. రెండు అరటిపండ్లను మెత్తగా మెదిపి పేస్ట్‌లా చేసి ముఖంపై రాసి సుమారు అరగంట తర్వాత కడిగేయాలి. కావాలంటే తేనె, అవకాడోతో కలిపి కూడా ఉపయోగించవచ్చు. క్యారెట్‌లో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడి చర్మాన్ని మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది. ఉడికించిన క్యారెట్‌ను తేనెతో కలిపి పేస్ట్ చేసి ముఖానికి పట్టించి అరగంట తర్వాత కడిగేయాలి. అలాగే క్యారెట్‌ను నేరుగా ఆహారంగా తీసుకోవడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

అనాసపండు లో ఉండే ఎంజైములు చర్మానికి తేమను అందించడంతో పాటు చనిపోయిన కణాలను తొలగించడంలో సహాయ పడతాయి.

అనాస పండు ముక్కను నేరుగా ముఖంపై రుద్ది 20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేయాలి. చర్మ ఆరోగ్యానికి అత్య ంత సులభమైన మార్గం తగినంత నీరు తాగ డం. రోజుకు కనీసం రెండు లీటర్ల నీరు తాగ డం వల్ల శరీరం, చర్మం తేమను నిల్వ చేసు కోవడానికి సహాయ పడుతుంది.

# మధుమేహం ఉన్నవారికి వరం విటమిన్ డి

## సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి




విటమిన్ డి శరీరానికి అత్యంత అవసరమైన పోషకాలలో ఒకటి. దీనిని సన్‌షైన్ విటమిన్ అని కూడా పిలుస్తారు. ఎముకల ఆరోగ్యంతోపాటు శరీరంలోని అనేక కీలక వ్యవస్థలు సక్రమంగా పనిచేయడానికి ఇది అవసరం. ఒక అధ్యయనం ప్రకారం విటమిన్ డి క్లోమ గ్రంథి (ప్యాంక్రియాస్)లో ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసి, నిల్వ చేసి, విడుదల చేసే బీటా కణాల పనితీరును మెరుగుపరచడంలో సహాయపడే అవకాశం ఉందని పరిశోధకులు గుర్తించారు. దీంతో మధుమేహం చికిత్సలో విటమిన్ డి పాత్రపై కొత్త ఆశలు కనిపిస్తున్నాయి. పరిశోధకుల ప్రకారం శరీరంలో విటమిన్ డి స్థాయిలు ఎక్కువగా ఉండటం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం తక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. విటమిన్ డి రిసెప్టర్‌ను చురుకుగా చేయడం ద్వారా శరీరంలోని వాపులను తగ్గించే జన్యువుల పనితీరు మెరుగుపడి, ఒత్తిడిలో కూడా బీటా కణాలు మనుగడ సాగించేందుకు తోడ్పడతాయని అధ్యయనం పేర్కొంది. అయితే కేవలం విటమిన్ డి ఒక్కటే బీటా కణాలను పూర్తిగా రక్షించలేదని కూడా పరిశోధకులు వెల్లడించారు

**సూర్యకాంతి తగలాలి..**

శరీరంలో విటమిన్ డి లోపం రాకుండా ఉండాలంటే ప్రతిరోజూ కొంతసేపు సూర్యరశ్మిలో గడపడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. రోజుకు కనీసం ఐదు నిమిషాలపాటు ఎండలో ఉండటం వల్ల చర్మంలో ఉండే కొలెస్ట్రాల్‌పై సూర్యుని అతినీలలోహిత కిరణాలు ప్రభావం చూపి విటమిన్ డిగా మారుతుంది. అలాగే వారానికి కనీసం మూడు రోజులైనా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య సూర్యరశ్మి శరీరానికి అందితే విటమిన్ డి స్థాయిలు పెరగడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఆహారంలో విటమిన్ డి సమృద్ధిగా ఉండే పదార్థాలను చేర్చుకోవడం కూడా అవసరం. ముఖ్యంగా పుట్టగొడుగులు, గుడ్డు పచ్చసొన, కాడ్ లివర్ ఆయిల్, కొవ్వు ఎక్కువగా ఉండే చేపలు వంటి ఆహారాల్లో విటమిన్ డి లభిస్తుంది.

**ఈ ఆహారాలను తీసుకుంటే..**

సోయా పాలు, మజ్జిగ వంటి పానీయాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం కూడా విటమిన్ డి అందించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. అయితే ఇతర విటమిన్ డి ఫోర్టిఫైడ్ పానీయాలను తీసుకునే ముందు పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. విటమిన్ డి లోపం ఉన్నట్లు వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయినప్పుడు మాత్రమే వైద్యుల పర్యవేక్షణలో విటమిన్ డి సప్లిమెంట్లను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. స్వయంగా మందులు వాడటం ఆరోగ్యానికి హానికరమవుతుందని హెచ్చరిస్తున్నారు. విటమిన్ డి ఎక్కువగా కాడ్ లివర్ ఫిష్ ఆయిల్, ఎండబెట్టిన షిటాకే పుట్టగొడుగులు, గుడ్లు, పూర్తి పాలతో తయారుచేసిన మజ్జిగ, చెడార్ లేదా పార్మెసన్ చీజ్ వంటి ఆహారాల్లో లభిస్తుంది. వీటిని తీసుకోవడం ద్వారా మనం తగినంత విటమిన్ డి ని పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు

# లివర్ డ్యామేజ్ ఈ 5 లక్షణాలను అస్సలు నిర్లక్ష్యం చేయొద్దు

మన శరీరంలో కాలేయం (లివర్) అత్యంత ముఖ్యమైన అవయవం. శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపించడం, ఆహారం జీర్ణం కావడానికి సహాయపడటం, పోషకాలను నిల్వ చేయడం వంటి ఎన్నో కీలక పనులు చేస్తుంది. అయితే కాలేయంలో సమస్య వచ్చినా చాలా మంది మొదట్లో దానిని గుర్తించరు. కాలేయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స సులభంగా చేయవచ్చు. ముఖ్యంగా ముఖం, మెడ, చేతులు, శరీరంలో కనిపించే కొన్ని మార్పులు కాలేయం సరిగా పనిచేయడం లేదనే సంకేతాలు కావచ్చు.

చాలామంది ఈ లక్షణాలను ఒత్తిడి లేదా వయసు పెరగడం వల్ల వచ్చాయని భావించి నిర్లక్ష్యం చేస్తారు. కానీ ఇవి కాలేయం విషపదార్థాలను తొలగించడం, హార్మోన్లను సమతుల్యం చేయడంలో ఇబ్బంది పడుతోందని సూచించే అవకాశం ఉంది.




**ఆకలి తగ్గడం లేదా తరచూ వికారం రావడం**

ఆకలి సరిగా లేకపోవడం, తినాలనిపిం చక పోవడం లేదా ఎలాంటి కారణం లేకుండానే తరచూ వికారం రావడం కాలేయ సమస్యకు సంకేతం కావచ్చు.

**పొట్ట చుట్టూ కొవ్వు పెరగడం**

ముఖ్యంగా పొట్ట భాగంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోవడం, కాలేయంలో కొవ్వు పేరుకు పోవడం (ఫ్యాటీ లివర్) లేదా కాలేయం కొవ్వును సరిగా జీర్ణం చేయలేకపోవడాన్ని సూచించే అవకాశం ఉంది.

**ముఖం, మెడ లేదా చేతులపై నల్లటి మచ్చలు**

ముఖం, మెడ లేదా చేతులపై నల్లటి మచ్చలు లేదా చర్మం నల్లబడడం కనిపిస్తే, అది ఇన్సులిన్ నిరోధకత లేదా కాలేయ పనితీరులో సమస్యకు సంబంధించిన సంకేతం కావచ్చు.

**పొత్తికడుపు కుడివైపు నొప్పి లేదా అసౌకర్యం**

పొత్తికడుపు పైభాగంలో కుడివైపు నొప్పి, బిగుతుగా అనిపించడం లేదా అసౌకర్యం ఉంటే, అది కాలేయంలో వాపు లేదా ఇతర సమస్యకు సూచన కావచ్చు.

**విశ్రాంతి తీసుకున్నా అలసట తగ్గకపోవడం**

రాత్రంతా బాగా నిద్రపోయినా, విశ్రాంతి తీసుకున్నా కూడా అలసటగా అనిపిస్తే, దానికి కాలేయం సరిగా పనిచేయకపోవడం ఒక కారణం కావచ్చు.

# స్లీప్ హైజీన్ పాటించండి

నిద్రలో ఉన్నప్పుడు మెదడులో, శరీరంలో అనేక జీవ రసాయన ప్రక్రియలు జరుగుతాయి. ఈ చర్యలు ఎదుగుదలను, శరీర అవయవాల నియంత్రణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. భావోద్వేగాలను నిద్ర ప్రభావితం చేస్తుంది. జ్ఞాపకశక్తిని, నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది. నేర్చుకున్నవన్నీ మెదడు సరిగా అర్థం చేసుకుని జ్ఞాపకంగా నమోదు చేసుకుంటుంది. వయసుకు తగ్గట్టుగా నిద్ర లేకపోతే.. నిద్రలో జరిగే ప్రక్రియలన్నీ సజావుగా సాగవు. పిల్లలు ఎక్కువ సమయం, పెద్దలు తక్కువ సమయం నిద్ర పోతారు. సంవత్సరంలోపు పిల్లలు రోజులో పన్నెండు నుంచి పదహారు గంటలు నిద్రపోతారు. రెండు నుంచి అయిదేళ్ల లోపు పిల్లలు పదకొండు గంటలు, ఆరు నుంచి పన్నెండేళ్ల మధ్య వయసు పిల్లలు తొమ్మిది నుంచి పది గంటలు నిద్రపోతారు. ఆపై వయసు వాళ్లు రోజుకు ఎనిమిది గంటలు నిద్రపోతే సరిపోతుంది. ఒకే



వయసు పిల్లలందరూ కచ్చితంగా ఒకే సమయం నిద్రపోరు. కొంత తేడా ఉంటుంది. నిద్ర సరిపోకపోతే మత్తుగా ఉంటుంది. అప్రమత్తత ఉండదు. జ్ఞాపకశక్తి తక్కువగా ఉంటుంది. హైపర్‌యాక్టివ్‌గా ఉంటారు. చేయకూడదనే పనులు చేస్తుంటారు. కొంతమంది అనారోగ్య సమస్యల వల్ల నిద్ర సమస్యలు ఎదుర్కొంటారు. నిద్రపోవాలని ఉన్నా ఒక్కోసారి టాన్సిల్స్ పెద్దగా ఉండి ఇబ్బంది పెడతాయి. గురక పెడతారు. కొంతమంది పిల్లలు నిద్రలో ఉలిక్కిపడి లేస్తారు..

TGTEL/25/A4111



# మీ సేవలకు ధన్యవాదాలు మీరు తదుపరి బాధ్యతల్లోనూ విజయమంతమవ్వాలి

భారత జట్టుకు విశేష సేవలందించిన అసిస్టెంట్ కోచ్‌లు రియాన్ టెన్ డస్చేట్, టి.దిలీప్ కుమార్‌కు బీసీసీఐ ధన్యవాదాలు తెలిపింది. కాంట్రాక్ట్ ముగియ డంతో ఈ ఇద్దరిని పొడిగించని భారత బోర్డు.. తదుపరి వారు చేపట్టబోయే బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షిం చింది. శ్రీలంక పర్య టనకు టీమిండియా వెళ్లడంతో డస్చేట్, దిలీ ప్‌లకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది బీసీసీఐ.





టీమిండియాకు విశేష సేవలందించినందకు అసిస్టెంట్ కోచ్ రియాన్ డస్చేట్, ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్‌లకు ధన్యవాదాలు. భారత జట్టు విజయాల్లో మీ ఇద్దరి అంకితభావం, వృత్తిపరమైన నైపుణ్యం, నిరంతర శ్రమ కీలక పాత్ర పోషించాయి. మీ ఇద్దరి కెరీర్ విజయ వంతమవ్వాలని కోరుకుంటున్నాం అని ఎక్స్ పోస్ట్‌లో బీసీసీఐ వెల్లడించింది. శ్రీలంక పర్య టనకు ముందే భారత జట్టు ఇద్దరు సహాయక కోచ్‌ల సేవలకు ఎండ్ కార్డ్ పడింది. ప్రధాన కోచ్ గౌతం గంభీర్ ఏరికోరి తీసుకున్న రియాన్ టెన్ డస్చేట్ వైదొలిగాడు. ఫీల్డింగ్ కోచ్‌గా సేవలందిస్తున్న టి.దిలీప్ ( కాంట్రాక్ట్ కూడా ముగిసింది. ఐర్లాండ్, ఇంగ్లండ్ చేతిలో వైట్‌వాష్ అనంతరం డస్కేట్ సమర్పించిన రాజీనామా లేఖను మంగళ వారం భారత క్రికెట్ నియంత్రణ మండ లి ఆమోదించింది. అలానే దిలీప్‌ను కూడా సాగనంపింది బీసీసీఐ. దాంతో.. టీమిండియాతో వీరికు కున్న అనుబంధం ముగిసింది.

# నాలుగేళ్లకు జంటగా వైల్డ్‌కార్డుతో ఎంట్రీ ఇవ్వనున్న నల్లకలువలు

ఒకప్పుడు మహిళల టెన్నిస్‌ను ఏలిన 'విలియమ్స్ సిస్టర్స్' మళ్లీ జోడీ కడుతున్నారు. కోర్టులోకి దిగారంటే తిరుగులేని ఆధిపత్యంతో రికార్డులు బద్ధలుకొట్టే సెరీనా విలియమ్స్, వీనస్ విలియమ్స్‌లు నాలుగేళ్ల తర్వాత డబుల్స్‌లో జంటగా ఆడబోతున్నారు. త్వరలో జరుగనున్న సిన్సినాటి ఓపెన్‌లో ఈ అమెరికా నల్లకలువలు వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇవ్వడం ఖాయమైంది.సింగిల్స్, డబుల్స్ ఏదైనా.. టైటిల్ మాదే అన్నట్టు చెలరేగి ఆడే విలియన్స్ సిస్టర్స్ మళ్లీ జంటగా అభిమానులను అలరించనున్నారు. నాలుగేళ్ల విరామం తర్వాత వీరిద్దరూ మహిళల డబుల్స్‌లో ప్రత్యర్థుల భరతం పట్టేందుకు వస్తున్నారు.వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్‌తోనే ఇద్దరూ అక్కాచెల్లెల్లు కలిసి ఆడాలని భావించారు. కానీ, అవకాశం చేజారింది. ఇప్పుడు సిన్సినాటి ఓపెన్‌లో వీరికి వైల్డ్ కార్డ్



ఎంట్రీ లభించింది. ఆగస్టు 8వ తేదీన ఈ మెగా ఈవెంట్ ప్రారంభం కానుంది. ఇదివరకూ 2022 యూఎస్ ఓపెన్‌లో చివరిసారిగా కలిసి ఆడారీ వెటరన్ సిస్టర్స్. గతంలో డబుల్స్ జోడీగా వీరు 14 టైటిళ్లు సాధించిన విషయం తెలిసిందే.

# యాషెస్ సిరీస్ ఆడను కానీ ఇంగ్లండ్ జట్టుకు కోచింగ్ ఇవ్వాలనుంది





అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన బెన్ స్టోక్స్ యూటర్న్ గురించి వస్తున్న వార్తలను ఖండించాడు. వచ్చే ఏడాది యాషెస్ సిరీస్‌లో స్టోక్స్ ఆడే అవకాశాలున్నాయని ఈసీబీ ఎండీ రాబ్ కీ పేర్కొనడం అంతా ఉత్తిదే అని స్టోక్స్ తేల్చేశాడు. తనకు యాషెస్ ఆడాలనే ఉద్దేశం లేదని, కాకపోతే ఇంగ్లండ్ జట్టుకు ప్రధాన కోచ్‌గా సేవలందించాలని ఉందని 35 ఏళ్ల ఈ మాజీ కెప్టెన్ తన మనసులోని మాటను వెల్లడించాడు.ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలిగిన బెన్ స్టోక్స్ కోచ్‌గా అవతారమెత్తాలని అనుకుంటున్నాడు. టెస్టు క్రికెట్‌ను ప్రాణంగా ప్రేమించే అతడు.. తిరిగి కోచ్‌గా ఇంగ్లండ్ జట్టుకు మెలకులు నేర్పాలని ఆరాటపడుతున్నాడు. ఈ విషయాన్ని స్టోక్సే స్వయంగా చెప్పాడు.'నేను లెవల్ త్రీ కోచింగ్‌లో ఉన్నా. ప్రస్తుతం నేను దేశవాళీలో ఆడుతున్నా. పూర్తిగా ఆట మానేశాక నేను కోచింగ్ ఇవ్వాలనుకుంటున్నా. రిటైరైనా.. క్రికెట్‌తో ఎలా కొనసాగాలో నాకు తెలుసు. ఏదో ఒకరోజు ఇంగ్లండ్ కోచ్‌గా పనిచేయడాన్ని నేను ఇష్టపడతాను. ఆటను వదిలేశాక.. నా మనసులో తట్టిన ఆలోచన అదే' అని స్టోక్స్ వివరించాడు. లార్డ్స్ టెస్టులో ఓటమి అనంతరం స్టోక్స్ వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే.

# కేఎల్ రాహుల్‌ను అలా ఉండటం చూడటం అదే మొదటిసారి వసీం జాఫర్

టీమిండియా క్రికెటర్ కేఎల్ రాహుల్ రాహుల్ సాధారణంగా చాలా ప్రశాంతంగా, నిశ్శబ్దంగా ఉంటాడని.. కానీ ఐపీఎల్‌లో పంజాబ్ జట్టు ప్రదర్శన కారణంగా అతను తీవ్ర నిరాశకు గురయ్యాడని భారత మాజీ క్రికెటర్, పంజాబ్ కింగ్స్ మాజీ బ్యాటింగ్ కోచ్ వసీం జాఫర్ తెలిపారు. అలాగే తన కెరీర్‌లో ఒకే ఒక్కసారి కోపంగా ఉండటం చూశానని దూరదర్శన్‌లోని 'ది గ్రేట్ ఇండియన్ క్రికెట్ షో'లో మాట్లాడుతూ, ఆ ఫ్రాంచైజీతో తన కోచింగ్ అనుభవాలకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను జాఫర్ జాపర్ వెల్లడించారు.ఎల్ రాహుల్ 2018 నుండి 2021 వరకు పంజాబ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. బ్యాటింగ్‌లో రాణించినప్పటికి జట్టును విజయపథంలో నడిపించడంలో విఫలమయ్యాడు. అదే సమయంలో వసీం





జాఫర్ ఆ జట్టుకు ప్రధాన కోచ్‌గా పనిచేశారు. ఈ క్రమంలో జాఫర్ నాటి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. పంజాబ్ చాలాసార్లు గెలిచే స్థితిలో ఉండి కూడా మ్యాచ్‌లు స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యామన్నారు. రాహుల్ సహజంగానే చాలా ప్రశాంతంగా ఉండే వ్యక్తి మితభాషి. ఎక్కువగా తన సన్నిహిత స్నేహితుల మధ్యే గడపుతారు. బయట ఎక్కువగా కనిపించరు. మైదానంలో లేదా బయట ఆయన సహనం కోల్పోవడం చాలా అరుదైన విషయమన్నారు. అయితే సులభంగా గెలవాల్సిన ఒక మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత రాహుల్ నిజంగా కోపంగా ఉండటం నేను మొదటిసారి చూశాను.అతను అప్పుడు అభ్యంతరకరంగా ఏమీ మాట్లాడలేదు, కానీ మేము ఎంత పేలవంగా ఆడామన్న దానిపై అతను ఎంత తీవ్ర అసహనానికి గురయ్యాడో స్పష్టంగా కనిపించిందని పేర్కొన్నాడు. కేఎల్ రాహుల్ కొంచెం కోపంగా ఉండటం నేను చూడటం అదే ఏకైక సందర్భం అదేనని జాఫర్ తెలిపారు.

# బీడబ్ల్యూఎఫ్ సింధుకు 9వ సీడింగ్ సాత్విక్‌చిరాగ్ జోడీకి 5వ స్థానం





ప్రతిష్ఠాత్మక 'బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్' సీడింగ్స్ విడుదలయ్యాయి. జపాన్ ఓపెన్ విజేత, రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత పి.వి. సింధు మహిళల సింగిల్స్ విభాగంలో 9వ సీడ్‌గా నిలిచింది. 2022 ఆసియా గేమ్స్ స్వర్ణ పతక విజేతలైన సాత్విక్‌సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ పురుషుల డబుల్స్‌లో 5వ సీడింగ్ దక్కించుకుంది. ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియం వేదికగా బీడబ్ల్యూఎఫ్ టోర్నీ ఆగస్టు 17 నుంచి 23 వరకు జరగనుంది.భారత్ తరఫున ఐదు విభాగాల్లోనూ రెండేసి ఎంట్రీలు నమోదు కాగా, నాలుగు విభాగాల్లో కనీసం ఒక సీడెడ్ క్రీడాకారుడు చోటు సాధించడం విశేషం. పురుషుల సింగిల్స్‌లో మాజీ వరల్డ్ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత లక్ష్యసేన్ 14వ సీడ్‌గా, మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జంట 15వ సీడ్‌గా ఎంపికయ్యారు. రేపు (బుధవారం) టోర్నీ అధికారిక డ్రా విడుదల కానుంది. పురుషుల సింగిల్స్‌లో చైనాకు చెందిన ప్రపంచ ఛాంపియన్ షీ యుకీ, మహిళల సింగిల్స్‌లో దక్షిణ కొరియా సంచలనం అన్ సే యంగ్ అగ్ర సీడ్లుగా బరిలోకి దిగనున్నారుమహిళల విభాగంలో జపాన్‌కు చెందిన అకానే యమగుచి రెండో సీడ్‌గా ఎంపికవ్వగా.. చైనా షట్లర్లు వాంగ్ జీ యీ, చెన్ యుఫెయ్ మూడు, నాలుగు స్థానాల్లో నిలిచారు.

పురుషుల డబుల్స్‌లో దక్షిణ కొరియాకు చెందిన కిమ్ వోన్ హో- సియో సెయుంగ్ జై జోడి టాప్ సీడ్‌గా బరిలోకి దిగుతోంది. ఉత్కంఠభరితంగా సాగే ఈ ప్రపంచ టోర్నీలో భారత క్రీడాకారులు సీడింగ్స్‌కు తగ్గట్టు రాణించి పతకాలతో మెరు స్తారని అభిమానులు ఆశిస్తున్నారు.

# షమీ ఎంపికపై అజిత్ అగార్కర్ క్లారిటీ ఇంగ్లాండ్ టూర్‌కు దూరం కావడానికి అసలు కారణం ఇదే

టీమిండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక కాకపోవడంపై నెలకొన్న సందిగ్ధతకు బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తెరదించారు. షమీని కావాలనే పక్కన పెట్టలేదని, పూర్తి ఫిట్‌నెస్ లేకపోవడమే అతడు జట్టులో చోటు దక్కించుకోలేకపోవడానికి ప్రధాన కారణమని స్పష్టం చేశారు. ఇంగ్లాండ్ పరిస్థితుల్లో అనుభవజ్ఞుడైన పేసర్‌గా షమీ సేవలు జట్టుకు ఎంతో కీలకమని అగార్కర్ పేర్కొన్నారు. అతడు పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌తో అందుబాటులో ఉండి ఉంటే, ఎంపికలో మొదటి వరుసలో ఉండేవాడని వెల్లడించారు. అయితే ప్రస్తుతం టెస్టు క్రికెట్‌కు అవసరమైన శారీరక సామర్థ్యాన్ని ఇంకా పూర్తిగా అందుకోలేదని చెప్పారు.వన్డే ప్రపంచకప్ అనంతరం శస్త్రచికిత్స చేయించుకున్న షమీ బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో వైద్య నిపుణుల పర్యవేక్షణలో ఫిట్‌నెస్ సాధించేందుకు కఠినంగా శ్రమిస్తున్నట్లు అగార్కర్





తెలిపారు. టెస్టు క్రికెట్‌లో ఐదు రోజుల పాటు నిరంతరాయంగా బౌలింగ్ చేయాల్సి ఉండటంతో, కేవలం సాధారణ ఫిట్‌నెస్ సరిపోదని, ఎక్కువ ఓవర్లు వేయగల సామర్థ్యాన్ని కూడా నిరూపించుకోవాల్సి ఉంటుందని ఆయన వివరించారు. ఇంగ్లాండ్ పిచ్‌లపై షమీ వంటి స్వింగ్ బౌలర్ ప్రత్యర్థులకు పెద్ద సవాల్‌గా మారుతాడు. అయినప్పటికీ పూర్తిగా కోలుకోకముందే అతడిని మైదానంలోకి దించడం వల్ల గాయం మళ్లీ తిరగబడే ప్రమాదం ఉందని సెలెక్షన్ కమిటీ భావించినట్లు అగార్కర్ చెప్పారు.షమీ దీర్ఘకాల కెరీర్‌ను దృష్టిలో పెట్టుకుని వైద్య బృందం సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని, తొందరపడి రిస్క్ తీసుకోవాలని బీసీసీఐ భావించడం లేదని స్పష్టం చేశారు. అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి రావడానికి ముందు షమీ దేశవాళీ క్రికెట్‌లో ఆడాల్సి ఉంటుందని అగార్కర్ వెల్లడించారు. రంజీ ట్రోఫీ లేదా ఇతర దేశవాళీ టోర్నీల్లో బౌలింగ్ చేసి మ్యాచ్ ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాలని సూచించారు. మ్యాచ్ ప్రాక్టీస్‌తో పాటు పూర్తి స్థాయి శారీరక సామర్థ్యం సాధించిన తర్వాతే అతడిని మళ్లీ టీమిండియాలోకి ఎంపిక చేసే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. షమీ పూర్తిస్థాయిలో కోలుకుని మునుపటి లయను అందుకుంటే భారత జట్టుకు మళ్లీ కీలక బౌలర్‌గా మారే అవకాశాలు ఉన్నాయని అగార్కర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అతడి రీహాబిలిటేషన్ పురోగతిపై సెలెక్షన్ కమిటీ, బీసీసీఐ వైద్య బృందం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# రహానేకు దక్కాల్సిన గుర్తింపు ఎప్పుడూ దక్కలేదు సునీల్ గావస్కర్

టీమిండియా క్రికెటర్ అజింక్యా రహానే ఇటీవలే అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా రహానే గురించి దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్‌లా రహానేకు గుర్తింపు దక్కలేదని గావస్కర్ అభిప్రాయపడ్డాడు.కెప్టెన్‌గా రహానే రికార్డు అసాధారణమైనది. ఆరు మ్యాచ్‌లలో నాలుగు విజయాలు, ఒక్క ఓటమి కూడా లేదు. తన కెప్టెన్సీలో కొన్ని అద్భుతమైన విజయాలు సాధించినప్పటికీ, రాహుల్ ద్రవిడ్‌కు దక్కాల్సిన గుర్తింపు ఎలాగైతే దక్కలేదో, అలాగే రహానేకు కూడా గుర్తింపు రాలేదు. అతడికి దక్కాల్సిన ప్రశంసలు చాలా అరుదుగా లభించాయి. జట్టు గెలిచినప్పుడు, బ్యాటర్లు,





బౌలర్లు ఇలా వ్యక్తిగతంగా రాణించిన వారికే ప్రశంసలన్నీ దక్కుతాయి. కానీ జట్టు ఓడిపోయినప్పుడు నిందలన్నీ కెప్టెన్, కోచ్‌పై పడతాయి. ఇది భారత క్రికెట్‌లో సర్వసాధారణం' అని గావస్కర్ పేర్కొన్నాడు. '2021లో ఆస్ట్రేలియాలో జరిగిన సిరీస్‌లోని మొదటి టెస్టులో భారత జట్టు 36 పరుగులకే ఆలౌటై... చిత్తుగా ఓడింది. ఈ క్రమంలోనే రవిశాస్త్రితో కలిసి రహానే జట్టును గట్టెక్కించాడు. మునిగిపోవడానికి సిద్ధంగా ఉన్న ఓడ పగ్గాలు చేపట్టిన రహానే, దానిని సురక్షిత ప్రాంతాలకు చేర్చాడు. అంతేకాక ఆస్ట్రేలియా కంచుకోట అయిన 'ది గబ్బా'లో భారత్‌కు అపూర్వమైన తొలి విజయాన్ని అందించాడు. దానితో పాటు 2-1 తేడాతో సిరీస్ విజయాన్ని కూడా అందించాడు' అని గావస్కర్ తెలిపాడు

'నిజానికి, ఆస్ట్రేలియా సిరీస్‌లోని చివరి టెస్టులో చాలా మంది అగ్రశ్రేణి ఆటగాళ్లు గాయాల కారణంగా అందుబాటులో లేరు. అలాంటి స్థితిలో భారత జట్టు టెస్ట్ క్రికెట్‌లో తన గొప్ప విజయాల్లో ఒకటి సాధించింది. ఈ ఆటలో ఎవరూ అనవసరం కాదని, ఒకవేళ ఎప్పుడైనా నిరూపించాల్సి వస్తే.. ఈ సిరీసే ఉదాహరణ. రహానే నిస్వార్థమైన ఆట తీరుకు అభిమానుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. ఆటలో ఒక్క శత్రువు కూడా లేని క్రికెటర్లు చాలా తక్కువ మందే ఉంటారు. అలాంటి వారిలో రహానే ఒకడు' అని గావస్కర్ పేర్కొన్నాడు.

# ది ప్యారడైజ్ ఆలస్యం నాని సుజిత్‌బ్లడీ

## రోమియో సెట్స్‌కు వెళ్లే టైం ఫిక్స్

'ఓజీ' తర్వాత డైరెక్టర్ సుజీత్ నాని హీరోగా సినిమాకు ప్లాన్ చేస్తున్నాడని తెలిసిందే. 'బ్లడీ రోమియో' టీజర్‌ను కూడా విడుదల చేసి అభిమానులను ఖుషీ చేశాడు సుజీత్ . నాని ప్రస్తుతం ది ప్యారడైజ్ సినిమాను పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నాడు. అయితే ది ప్యారడైజ్ ఆలస్యమవుతుండటంతో సుజిత్ ఓజీ2 స్క్రిప్ట్ పనులపై ఫోకస్ పెట్టాడని ఈ క్రమంలో 'బ్లడీ రోమియో' సైడ్ అయిందన్న వార్తలు కూడా వచ్చాయి. తాజాగా ది ప్యారడైజ్ ఆలస్యం కారణంగా నాని అందుబాటులో ఉండే అవకాశం ఉండటంతో బ్లడీ రోమియో ప్లాన్‌లో మార్పులు చేశారని ఓ వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోందినెట్టింట కథనాల ప్రకారం అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే బ్లడీ రోమియో షూటింగ్ అక్టోబర్‌లో షురూ కానుందని




ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. లేటెస్ట్ టాక్ ప్రకారం నాని అక్టోబర్ నుంచి డేట్స్ కేటాయించాడట. కథానుగుణంగా సినిమాకు సంబంధించిన ప్రధాన భాగం లండన్‌లో షూట్ చేయనున్నారని తెలుస్తోంది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ ప్రాజెక్టును తెరకెక్కించాల్సి ఉండగా.. పలు కారణాల వల్ల నిహారికా ఎంట ర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో బ్లడీ రోమియో రాబోతుంది. వెంకట్ బోయనపల్లి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారుఇందులో నాని గ్యాంగ్‌స్టర్ నుంచి చెఫ్‌గా మారిన వ్యక్తిగా కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. ది ప్యారడైజ్ థియేటర్లకు ఎప్పుడెప్పుడొస్తుందా అని ఎదురుచూసి నిరాశలో ఉన్న అభిమానులకు బ్లడీ రోమియో సెట్స్ పైకి వెళ్లనుందనే వార్త గుడ్ న్యూస్ అనే చెప్పాలి. రాబోయే రోజుల్లో బ్లడీ రోమియోకు సంబంధించిన ఎలాంటి అప్‌డేట్స్ వస్తాయో చూడాలి మరి.

# బిగ్ బాస్ సీజన్ 20 అఫీషియల్ అనౌన్స్ మెంట్

## సెప్టెంబర్ 6 నుంచి సల్మాన్ ఖాన్ షో షురూ




టెలివిజన్ ప్రేక్షకులను ఎంతగానో అలరించే బిగ్ బాస్ రియాలిటీ షో 20వ ఎడిషన్ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురుచూస్తున్న తరుణంలో మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ హోస్ట్ చేయనున్న 'బిగ్ బాస్ సీజన్ 20' గ్రాండ్ ప్రీమియర్ తేదీని అధికారంగా ప్రకటించారు. ఈ సరికొత్త సీజన్ సెప్టెంబర్ 6వ తేదీ నుంచి కలర్స్ టీవీ మరియు జియో హాట్‌స్టార్ వేదికగా ప్రసారం కానుంది. ఈ క్రేజీ సీజన్‌కు సంబంధించి విడుదలైన ఫస్ట్ ప్రోమో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

విడుదలైన టీజర్‌లో సల్మాన్ ఖాన్ ఒక అందమైన గుర్రంపై గ్రాండ్ ఎంట్రీ ఇవ్వగా, ఆయన చెప్పిన ఒక డైలాగ్ అభిమానులలో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తోంది.

తన బ్లాక్‌బస్టర్ సినిమా 'కరణ్ అర్జున్'ను గుర్తుచేస్తూ.. "జో కరణ్ అర్జున్ మే హువా థా, వో హోగా అబ్ బిగ్ బాస్ మే.. తథాస్తు అంటూ సల్మాన్ ఇచ్చిన హింట్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది.

ఈ సీజన్‌లో ఆట మునుపెన్నడూ లేని విధంగా సరి కొత్తగా, ఊహించని ట్విస్టు లతో సాగుతుందని, ప్రేక్షకులు క్లూస్‌ను అం చనా వేయాల్సి ఉంటుందని సల్మాన్ ఖాన్ పేర్కొన్నారు.

# సినిమా ఫలితాలను ముందుగా అంచనా వేయలేం

## కంగువ డిజాస్టర్‌పై స్పందించిన సూర్య

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య తన కెరీర్‌లో ఎదురైన బిగ్గెస్ట్ సెట్‌బ్యాక్స్ మరియు విజయాల గురించి తాజాగా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. గతంలో భారీ అంచనాల మధ్య విడుదలైన 'కంగువ' సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంపై ఆయన స్పందించారు. సినిమా రంగంలో ఫలితాలను ఎప్పుడూ ముందుగా అంచనా వేయలేమని తెలిపిన సూర్య. ఇండస్ట్రీలో 30 ఏళ్ల అనుభవం ఉన్నప్పటికీ, ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకుంటూనే ఉన్నానని పేర్కొన్నారు.సినిమా ఫలితాల గురించి వివరిస్తూ.. ఒక చిత్రం కోసం దాదాపు 200 రోజులకు పైగా, అర్ధ సంవత్సరం పాటు ఎంతో కష్టపడి విశ్వాసంతో పని చేసినప్పటికీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద పూర్తిగా నిరాశపరిచిందని తెలిపారు. అదే సమయంలో కేవలం 45 రోజుల్లో షూటింగ్ పూర్తి చేసుకున్న మరో సినిమా ఆ సంవత్సరపు బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిందని అన్నారు. 'కంగువ' చిత్రం భారీ బజ్ మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద నిరాశపరచగా, ఆ తర్వాత ఆర్జే బాలాజీ దర్శకత్వంలో వచ్చిన 'కరుప్పు' సినిమా సూర్య



కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది.ఇదే ఇంటర్వ్యూలో లోకేష్ కనగరాజ్ సినిమా యూనివర్స్‌లోని మోస్ట్ అవేటెడ్ రోలెక్స్ పాత్ర గురించి కూడా సూర్య క్లారిటీ ఇచ్చారు. రోలెక్స్ ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రారంభమవుతుందనే దానిపై తనకు కూడా స్పష్టత లేదని, లోకేష్ ప్రస్తుతం అల్లు అర్జున్ సినిమాతో పాటు 'విక్రమ్ 2' పనులతో బిజీగా ఉన్నారని తెలిపారు. అయితే లోకేష్ మాత్రం ఇంటర్వ్యూలలో రోలెక్స్ స్క్రిప్ట్ రాస్తున్నానని చెబుతున్నారని, సరైన సమయం వచ్చినప్పుడు ఈ ప్రాజెక్ట్ ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు 'ఆవేశం' దర్శకుడు జీతు మాధవన్ దర్శకత్వంలో తన హోమ్ ప్రొడక్షన్‌లో తెరకెక్కిన సినిమా షూటింగ్ నిన్ననే పూర్తయిందని, ఈ సినిమా ఈ ఏడాది చివరి నాటికి ప్రేక్షకుల ముందుకు రానుందని సూర్య అధికారికంగా ప్రకటించారు.

# ఉదయనిధి కామెంట్స్‌పై ఖుష్బూ ఆగ్రహం

## బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్

తమిళనాడులో మాజీ ఉప ముఖ్యమంత్రి, నటుడు ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దక్షిణాది సినీ, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. తంజావూరులో నిర్వహించిన ఒక బహిరంగ సభలో నటి త్రిష పేరును ప్రస్తావిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై ప్రముఖ నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ సుందర్ ఘాటుగా స్పందిస్తూ ఉదయనిధిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఖుష్బూ సుందర్, మహిళలను అవమానించేలా మాట్లాడటం ఏ నాయకుడికీ తగదని పేర్కొన్నారు. ప్రజా వేదికపై మాట్లాడే ప్రతి మాటకు బాధ్యత ఉండాలని, రాజకీయ విభేదాల పేరుతో మహిళల గౌరవాన్ని దెబ్బతీయడం ఏమాత్రం సమంజసం కాదని ఆమె అభిప్రాయపడ్డారు.తన పోస్టులో మహిళా శక్తికి ప్రతీకగా భావించే దేవత చిత్రాన్ని పంచుకున్న ఖుష్బూ, "ఇలాంటి వ్యాఖ్యలు చీప్ రాజకీయ సంస్కృతికి నిదర్శనం. ప్రజలను నడిపించే స్థానంలో ఉన్నవారు మరింత బాధ్యతగా



వ్యవహరించాలి" అని పేర్కొన్నారు. మహిళల గౌరవాన్ని రాజకీయ విమర్శలకు ఆయుధంగా ఉపయోగించడం తప్పని ఖుష్బూ స్పష్టం చేశారు. రాజకీయాల్లో అభిప్రాయ భేదాలు సహజమే అయినప్పటికీ, వ్యక్తిగత దూషణలు లేదా మహిళలను కించపరిచే వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి మంచివి కావని అన్నారు. మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలను సాధారణంగా తీసుకుంటే, రేపు ఏ కుటుంబమైనా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొనే ప్రమాదం ఉంటుంది. రాజకీయ నాయకులు తమ మాటలపై నియంత్రణ పాటించాలి అని ఆమె పేర్కొన్నారు.త్రిష పేరును వివాదంలోకి లాగడం అనవసరమని పేర్కొన్న ఖుష్బూ, ఉదయనిధి స్టాలిన్ ఎలాంటి షరతులు లేకుండా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తన వ్యాఖ్యలు తప్పని అంగీకరించి బాధ్యతాయుతంగా స్పందించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. కాగా, కావేరి జలాల అంశంపై తంజావూరులో నిర్వహించిన నిరసన సభలో ఉదయనిధి స్టాలిన్ ప్రసంగిస్తుండగా, సభలోని ఒక వ్యక్తి త్రిష పేరును ప్రస్తావిం చినట్లు వీడియోల్లో కనిపించింది.

# వంశీ పైడిపల్లి సినిమాకు పారితోషికం

## తగ్గించిన సల్మాన్ క్లారిటీ ఇచ్చిన మేకర్స్

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, టాలెంటెడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా సినిమాకు సంబంధించి వస్తున్న వార్తలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్రంలో నటించేందుకు సల్మాన్ ఖాన్ తన పారితోషికాన్ని భారీగా తగ్గించుకున్నారంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. అయితే ఆ వార్తలను సినిమా నిర్మాతలు తాజాగా ఖండించారు. ఆ ప్రచారమంతా పూర్తిగా నిరాధారమైనదని స్పష్టం చేశారు. ఇలాంటి ఊహాగానాలపై స్పందించడం కంటే, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా అనుభూతిని అందించడమే తమ ప్రధాన లక్ష్యమని మేకర్స్ పేర్కొన్నారు. 63'గా పిలవబడు




తున్న ఈ సినిమా ప్రస్తుతం అత్యంత కీలకమైన ముంబై యాక్షన్ షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది. 2027 ఈద్ కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతుండగా, ఇందులో భాగంగా ఆగస్టు 6 నుంచి ముంబైలో భారీ యాక్షన్ షెడ్యూల్ ప్రారంభం కానుంది. దాదాపు ఆరు వారాల పాటు సాగనున్న ఈ షెడ్యూల్‌లో మూడు భారీ యాక్షన్ సీక్వెన్స్‌లతో పాటు వందలాది మంది జూనియర్ ఆర్టిస్టులతో కూడిన పెద్ద ఎత్తున క్రౌడ్ సీన్స్ చిత్రీకరించనున్నారు. సెప్టెంబర్ అంతటా ఈ షూటింగ్ కొనసాగనుండగా, అక్టోబర్ నాటికి యాక్షన్ పార్ట్ మొత్తాన్ని పూర్తి చేయాలని చిత్ర యూనిట్ టార్గెట్ పెట్టుకుంది. ఈ భారీ యాక్షన్ షెడ్యూల్‌ను మొదట హైదరాబాద్‌లో ప్లాన్ చేసినప్పటికీ, కొన్ని కారణాల వల్ల దానిని ముంబైకి మార్చినట్లు సమాచారం. సల్మాన్ ఖాన్ స్టంట్స్‌తో పాటు జనాల మూవ్‌మెంట్ కూడా చాలా కీలకంగా ఉండే ఈ షెడ్యూల్‌లో ప్రముఖ నటి నయనతార కూడా యూనిట్‌తో చేరనున్నట్లు తెలుస్తోంది.

# గచ్చిబౌలిలో చార్మినార్ సెటప్

## ప్రభాస్ ఫౌజీ షూటింగ్‌కు సాలిడ్ ప్లాన్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతిష్టాత్మక పీరియడ్ యాక్షన్ డ్రామా ఫౌజీపై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా చిత్రీకరణ కోసం హైదరాబాద్‌లో భారీ స్థాయిలో చార్మినార్ సెట్ నిర్మిస్తుండటం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా చార్మినార్ నేపథ్యంలో సన్నివే శాలు చిత్రీకరించాలంటే పాతబస్తీ ప్రాంతాన్నే ఎంచుకుంటారు. అయితే 'ఫౌజీ' బృందం మాత్రం అందుకు భిన్నంగా నిర్ణయం తీసుకు ంది. గచ్చిబౌలి--లింగంపల్లి ప్రధాన రహదారిలోని పాత అల్యూమినియం ఫ్యాక్టరీ ప్రాంగణంలో అసలు చార్మినార్‌ను తలపించేలా భారీ సెట్‌ను ప్రత్యేకంగా నిర్మిస్తోంది. నిజమైన కట్టడాన్ని పోలి ఉండేలా అత్యంత నైపుణ్యంతో ఈ సెట్‌ను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.ప్రభాస్‌కు ఉన్న అపారమైన అభిమానుల ఆదరణను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పాతబస్తీలో షూటింగ్ నిర్వహిస్తే వేలాది మంది అభిమానులు అక్కడికి చేరుకునే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు, భద్రతా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని చిత్రబృందం భావించింది. షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేందుకు ప్రత్యేకంగా ఈ భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఆగస్టు 3 నుంచి ప్రారంభమైన ఈ షెడ్యూల్ దాదాపు 25 రోజుల పాటు కొనసాగనుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ కీలక సన్నివేశాల్లో పాల్గొననున్నారని సమాచారం. ఈ దశ పూర్తయిన తర్వాత సినిమా చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తవుతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేసి విడుదలకు సిద్ధం చేయాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేశారు.ఇటీవల సినిమా విడుదల వాయిదా పడుతుందంటూ సోషల్ మీడియాలో పలు వార్తలు ప్రచారంలోకి వచ్చినప్పటికీ, వాటికి నిర్మాతలు ఇప్పటికే చెక్ పెట్టారు. మైత్రీ మూవీ మేకర్స్ అధినేత వై. రవిశంకర్ స్పందిస్తూ, ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే డిసెంబర్ 3న 'ఫౌజీ' ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. దాదాపు రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాతో ఇమాన్వి టాలీవుడ్‌కు కథానాయికగా పరిచయం కానుండగా, అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చారిత్రక నేపథ్యం, విజువల్ గ్రాండియర్, ప్రభాస్ స్టార్‌డమ్ కలయికతో 'ఫౌజీ' భారతీయ సినీ ప్రేక్షకులకు అందించేందుకు సిద్ధమవుతోంది.

# మిర్జాపూర్ మూవీ నుంచి క్రేజీ ర్యాప్

## సాంగ్ దో నంబరీ పాట విన్నారా

ఓటీటీలో భారీ క్రేజ్ సంపాదించుకున్న పాపులర్ ఫ్రాంచైజ్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండి తెరపై సంచలనం సృష్టించడానికి సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే 'మిర్జాపూర్ ది మూవీ' నుంచి మేకర్స్ ఒక క్రేజీ మాస్ ర్యాప్ సాంగ్‌ను విడుదల చేశారు. 'దో నంబరీ' పేరుతో వచ్చిన ఈ హై-వోల్టేజ్ సాంగ్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చింది.ఈ పాటను ప్రముఖ ర్యాపర్ దండా నియో లీవాలా ఆలపించడమే కాకుండా స్వయంగా సాహిత్యాన్ని అందించి, స్వరపరిచారు. 'బందే నంబర్ 1 కే.. ధంధే దో నంబరీ' అంటూ సాగే లిరిక్స్,




ఊరమాస్ బీట్స్ యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 4, 2026 న థియేటర్లలో భారీ ఎత్తున విడుదల కానుంది. మరోవైపు అభిమా నులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'మిర్జా పూర్ ది మూవీ' ఆఫీషియల్ ట్రైలర్ ఈ నెల ఆగస్టు 11న విడుదల కానుంది.

ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్, అమెజాన్ ఎంజిఎమ్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మి స్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామాను అభినయ్ పండిట్ సినిమాటోగ్రఫీతో, మెహ్రాన్ ఎడిటి గ్‌తో విజువల్ వండర్‌గా తెరకెక్కిస్తున్నారు.

Printed by Published by Derangula Rani on behalf of Derangula Rani, printed at and published at 45-238/3, Srinivas Nagar, Jagathgirigutta, Qutubullapur editor Derangula Rani.VASISTA PRINTERS18-97, #306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, RANGAREDDY, TELANGANA - 500060 TGTEL/25/A4111